జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 27 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 50 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: షష్టి - 19:05:09 వరకు నక్షత్రంమూల - నిండా రాత్రి వరకు కరణంవణిజ - 19:05:09 వరకు పక్షంశుక్ల యోగంవారీయన - 17:09:13 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### పెట్రోల్, డీజిల్ ధరలు పెంచబోం

- కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ వెల్లడి
- ప్రజల్లో భయాందోళనలకు గురిచేయొద్దు
- ఫేక్ న్యూస్ ప్రచారం చేయొద్దని సూచన

పెట్రో ధరల పెంపుపై వస్తున్న వార్తలను కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇవన్నీ ఫేక్ న్యూస్ అని, ప్రజల్లో

మిగతా1 2లో..

### మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ

- తెలంగాణలోని మహిళలకు సూపర్ న్యూస్
- త్వరలో దరఖాస్తులను ఆహ్వానించనున్న సర్కార్!

తెలంగాణ మహిళలకు రేవంత్ సర్కార్ శుభవార్త అందించింది. మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది.

మిగతా 2లో..

# డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం..

- డిన్నర్ కార్యక్రమంలో కాల్పులు కలకలం
- భద్రతా సిబ్బందిపై ఆగంతకుడి కాల్పులు
- నిందితుడు అరెస్ట్.. ఘటనపై దర్యాప్తు
- 'మానసిక రోగి' అంటూ ట్రంప్ వ్యాఖ్యలు
- తీవ్రంగా ఖండించిన మోదీ, షెహబాజ్ షరీఫ్
- ఖండించిన పలు దేశాల అధ్యక్షులు, ప్రధానులు






వైట్ హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్ సమయంలో ఓ దుండగుడు కాల్పులు జరపడం కలకలం రేపింది. వాషింగ్టన్ లోని హిల్టన్ హోటల్‌లో జరిగిన వైట్ హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్ కార్యక్రమంలో శనివారం రాత్రి డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రంప్ భార్య మెలానియా ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, క్యాబినెట్ మంత్రులు కూడా ఉన్నారు. కాల్పులు జరిగిన వెంటనే సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ట్రంప్, వాన్స్ వారి కుటుంబాలను అక్కడి నుండి సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. కాల్పులు జరిపిన వ్యక్తిని భద్రతా సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ ఘటన తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిస్థితులపై స్పందించారు. అందరూ శాంతిని పాటించాలని విజ్ఞప్తి చేస్తూ, కార్యక్రమాన్ని కొనసాగించాలని తాను అధికారులకు చెప్పినట్లు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా భద్రతా సంస్థలపై మిగతా 2లో..



## తెలంగాణలో ప్రారంభమైన
# సెల్ఫ్ ఎన్యుమరేషన్

- రాష్ట్ర వ్యాప్తంగా తొలిసారి జనాభా లెక్కలు
- మొదటి దశలో స్వీయగణన చేపట్టిన అధికారులు
- నమోదు చేసుకున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రారంభించిన సిఎం రేవంత్
- ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సీఎం సూచన



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారి చేపట్టిన జనగణన రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం నుంచే ప్రారంభమైంది. మొదటి దశలో భాగంగా స్వీయగణన చేపడుతున్న అధికారులు ఇందుకోసం రూపొందించిన ప్రత్యేక పోర్టల్ ఉదయం 6 గంటల నుంచి అందుబాటులోకి వచ్చింది. స్వీయగణన తప్పనిసరి కాదని ఇదొక ఆప్షన్ మాత్రమే అని అధికారులు పేర్కొన్నారు. దేశంలో మొదటిసారి జరిగే సెల్ఫ్ ఎన్యుమరేషన్ చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని కొనియాడారు. జనగణనలో భాగంగా గవర్నర్ శివప్రతాప్ శుక్లా స్వీయగణనకు నమోదు చేసుకొని తన వివరాలు ఎంటర్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా అధికారుల సమక్షంలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకున్నారు. ప్రజలంతా ఇలాగే సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. జనగణనలో దేశంలోనే తెలంగాణ ప్రథమస్థానంలో ఉండేలా సెల్ఫ్ ఎన్యూమరేషన్ జరగాలని ఆయన ఆకాంక్షించారు. 16 ఏళ్ల తర్వాత దేశంలోని ఆయా రాష్ట్రాల్లో జనగణన జరుగుతుండగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రం మొదటి సారి జనాభా లెక్కల సేకరణను అధికారులు ప్రారంభించారు. 2 దశల్లో జరిగే జనగణనలోని మొదటి దశలోని స్వీయ ధ్రువీకరణ నేటి నుంచే ప్రారంభమైంది. సెల్ఫ్ ఎన్యుమరేషన్ కోసం అధికారులు రూపొందించిన ప్రత్యేక పోర్టల్ ఉదయం 6 గంటల నుంచి అందుబాటులోకి వచ్చింది. వచ్చే నెల 10 వరకు జరిగే స్వీయ ధ్రువీకరణలో 33 ప్రశ్నలు ఉంటాయని జనగణన డైరెక్టర్ హోలికేరి తెలిపారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ పూర్తయిన మిగతా 2లో..



## దిగ్బంధనం నీడలో చర్చలు
# అసాధ్యం

- ఒత్తిళ్లకు తలొగ్గి ఒప్పందాలు చేసుకోబోం
- ఇరాన్ ఓడరేవులను దిగ్బంధనం చేశారు
- అమెరికాతో ఒప్పందంపై ఇరాన్ వ్యాఖ్యలు

అమెరికాతో శాంతి చర్చలపై అనిశ్చితి నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక కామెంట్స్ చేశారు. అమెరికా విధిస్తున్న ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం, బెదిరింపుల నడుమ ఆ దేశంతో చర్చలు అసాధ్యమని తేల్చి చెప్పారు. శనివారం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పెజెష్కియాన్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన శాంతి చర్చలపై ఇరాన్ వైఖరిని స్పష్టం చేశారు. ఇరాన్ తన సార్వభౌమాధికారాన్ని వదులుకోదని, అలాగే ఒత్తిళ్లకు తలొగ్గి ఒప్పందాలు చేసుకోబోదని పెజెష్కియాన్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఉద్రిక్తతలకు అమెరికానే కారణమని పెజెష్కియాన్ పేర్కొన్నారు. అమెరికా అనుసరిస్తున్న చర్యలే చర్చలకు ప్రధాన అడ్డంకి ఆయన పాక్ ప్రధానితో చెప్పినట్లు 'ప్రెస్ టీవీ' నివేదించింది. ఏప్రిల్ 13 నుంచి ఇరాన్ ఓడరేవులను అమెరికా నౌకాదళం దిగ్బంధించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం వల్ల ఇరాన్ ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇలాంటి దిగ్బంధనాల నడుమ పరస్పర నమ్మకాన్ని పునరుద్ధరించడం అసాధ్యమని మిగతా 12లో..

## ప్రజావాణి సేవలు విస్తరణ

- ట్రాకింగ్ కోసం ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం
- రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రారంభం
- తరువాత దశలో మండల స్థాయిలో..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

రాష్ట్రంలో ప్రజల అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సేవలను క్షేత్రస్థాయికి విస్తరించాలని, తద్వారా వేగంగా సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన మరుసటి రోజున (2023 డిసెంబర్ 8వ తేదీన) ప్రజావాణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతి మంగళవారం, శుక్రవారం నాడు మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్‌లో ప్రజావాణి విజయవంతంగా అమలవుతోంది. అన్ని విభాగాలకు చెందిన అధికారులు

మిగతా 2లో..



## భారత్ గ్రీన్ ఎనర్జీలో
# దూసుకెళ్లాలి..

- శాంతి మనలోనే మొదలవుతుంది
- బుద్ధుని బోధనలు నేటి ప్రపంచానికి అవసరం
- ఈశాన్య రాష్ట్రాల్లో వెదురు రంగం మార్పులు
- ఈశాన్య భారతం.. అష్టలక్ష్మి: ప్రధాని మోడీ
- 133వ 'మన్ కీ బాత్'లో మోదీ ప్రసంగం
- తంతానియా కాళిబారి ఆలయంలో ప్రధాని పూజలు..

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన 133వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో దేశాభివృద్ధి, పర్యావరణం, సంస్కృతి, విజ్ఞాన శాస్త్ర రంగాల్లో భారతదేశం సాధిస్తున్న విజయాలను వివరిస్తూ ఉత్తేజకరమైన ప్రసంగం చేశారు. సామాన్యుల విజయగాథల నుంచి అణుశక్తి ప్రయోగాల వరకు అనేక అంశాలను ఆయన ఈ సందర్భంగా స్పృశించారు. ప్రధాని మోదీ ప్రకృతి సమతుల్యత గురించి మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్‌లోని టెరాయ్ ప్రాంతంలో పంట కోత సమయంలో ఏనుగులు గ్రామాల దరికి చేరడం వల్ల తలెత్తే ఘర్షణలపై ఆందోళన వ్యక్తం చేశారు. అదే సమయంలో, ఛత్తీస్‌గఢ్‌లో కృష్ణజింకలు తిరిగి కనిపించడం శుభపరిణామమని కొనియాడారు. ఒకప్పుడు ఎడారి ప్రాంతాలకు మిగతా 12లో..



## రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ జెండాలను
# ఎగురవేయాలి

- బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు
- నేడు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం
- రేవంత్, ఉత్తమ్‌తో తెలంగాణకు ఉపయోగం లేదు
- నల్లగొండ వెన్నుపూసను కాంగ్రెస్ విరిచేసింది
- గ్యారంటీలు, హామీలు, డిక్లరేషన్‌లు ఏమయ్యాయి?
- ఎవరు ఏం చేసినా మళ్లీ వచ్చేది బీఆర్ఎస్సే
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పార్టీ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణం, నియోజకవర్గం మరియు జిల్లా కేంద్రాల్లో పార్టీ జెండాలను ఎగురవేసి, ఆవిర్భావ వేడుకలను పండుగలా నిర్వహించాలని మిగతా 12లో..

## తెలంగాణలో భారీగా వడగాల్పులు..

- రాబోయే మూడు రోజుల పాటు తీవ్రం!
- 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతల నమోదు చాన్స్
- తెలంగాణలో ఎండల మహోగ్ర రూపం..
- ఒకేరోజు వడదెబ్బకు నలుగురు మృతి

తెలంగాణ వ్యాప్తంగా రాబోయే మూడు రోజుల పాటు భానుడు చుక్కలు చూపించనున్నాడు. పలు జిల్లాల్లో ఎండల తీవ్రత విపరీతంగా ఉంది. 42 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతల వరకు ఎండలు మండనున్నాయి. మరోవైపు తెలంగాణలో భానుడి భగ భగలు కొన సాగుతున్నాయి. ఈ

మిగతా 12లో..

# సంపాదకీయం

## హామీలను ఇచ్చి మరిచారు

అధికారంలోకి రావడానికి అనేక హామీలు గుప్పించడం, తరవాత వాటిని విస్మరించడం పరిపాటిగా మారింది. అలవికాని హామీలు ఇవ్వడం, ప్రజలను మోసం చేయడం అలవాటు చేసుకున్నారు. బిఆర్ఎస్ బాటలోనే ఇప్పుడు కాంగ్రెస్ కూడా మోసాల దారిలో నడుస్తోంది. ఇచ్చిన హామీలను అమలు చేయలేక చతికిల పడింది. రాష్ట్ర ఆదాయం మొత్తాన్ని వడ్డీలు కట్టడానికే అన్నట్లుగా అప్పులు చేసి చూపారు. అప్పులతో తెలంగాణ చితికి పోతోంది. ఇందులో అన్ని పార్టీలతది ఒకటే దారిగా ఉంది. తెలంగాణ ఏర్పడ్డాక కెసిఆర్ ప్రభుత్వ హాయంలో ఆర్టీసి దాదాపు రెండునెలల పాటు సమ్మెకు దిగింది. వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న హామీని ఆనాడు కెసిఆర్, ఈనాడు రేవంత్ రెడ్డి ఇద్దరూ నిలబెట్టుకోలేక పోయారు. దూరదృష్టి లేక రవాణా శాఖ.. సమ్మెకు కారణమయ్యారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, వేతన సవరణ, బకాయిల చెల్లింపు సహా మొత్తం 32 అంశాలపై కార్మిక సంఘాల జేఏసీ ఏడాది కాలంగా ప్రభుత్వ పెద్దలకు, ఆర్టీసీ యాజమాన్యానికి వినతిపత్రాలు ఇచ్చింది.. విజ్ఞాపనలు చేసింది. సమ్మెకు వేళయిన తరుణంలో మంగళవారం ఆగమేఘాలపై అధికారుల కమిటీ పేరుతో ప్రభుత్వం ఓ కంటి తుడుపు ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. ఏడాదిగా పట్టింపులేనితనం ప్రదర్శించి, ఇప్పుడు నాలుగు వారాల గడువు కోరటం విడ్డూరం. ఇలాంటి కాలయాపన కమిటీతో ఒరిగేదేమీ లేదని భావించిన కార్మికులు, సమస్యలు పరిష్కరించే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పి, మంగళవారం అర్ధరాత్రి నుంచే సమ్మెకు వెళ్లారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సు చక్రాలు ఆగిపోయాయి. 6,000 బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ప్రతి రోజూ 60 లక్షల మంది ప్రయాణించే ఆర్టీసీలో సమ్మెతో ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు ఎండలు మండిపోతుంటే ప్రైవేటు వాహనాలు అందుబాటులో లేక ప్రయాణాలు ప్రయాసగా మారాయి. విద్యార్థులు, రోజువారీ, కూలీలు, ఉద్యోగులు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రజా రవాణాను ఆశ్రయించే ఇతర ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. డిపోల వద్ద కార్మికుల ధర్నాలు, పోలీసులు అడ్డుకోవడంతో పలుచోట్ల ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ నష్టాల్లో సాగుతోంది. ఆర్టీసీ కార్మికులను ఒప్పించలేక, మెప్పించలేక చతికిలపడిన తీరు రేవంత్ సర్కార్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి. మాటలు, ఆవేశంతో కూడిన ప్రసంగాలతో ప్రజలను ఎల్లకాలం బురిడీ కొట్టించలేమని అధికార కాంగ్రెస్ నేతలు గుర్తించాలి. నిత్యం అరకోటి మందికి పైగా ప్రయాణించే ప్రజారవాణా వ్యవస్థలో సమస్యల పరిష్కారం చూపడంలో రెండున్నరేళ్లుగా నిర్లక్ష్యం వహించారు. ప్రభుత్వం ఇంకా దాటవేత ధోరణి అవలంబించి సమస్యను జటిలం చేయకుండా సమ్మెకు కారణాలను గుర్తించి పరిష్కరించాలి. ఆర్టీసీ కార్మికుల,రాష్ట్ర ప్రజల విస్తృత ప్రయోజనాల దృష్ట్యా సమ్మెకు సత్వరమే పరిష్కారం కనుగొనాలి. ఈ దిశగా సర్కార్ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎన్నికల్లో డిక్లరేషన్లు, మ్యానిఫెస్టోలో హామీలు గుప్పించి, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన హస్తం నేతలు పాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నారు. ఇప్పుడు ప్రజా రవాణా వ్యవస్థ కూడా ఆ జాబితాలో చేరిపోయింది. హామీల అమలు, సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కార్మిక సంఘాలు సమ్మెబాట పట్టాయి. అధికారంలోకి రావటానికి కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలను ఇప్పుడు మరచిపోయి మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం కోసం ప్రణాళికను ప్రకటించినా ఆచరణలో పెట్టలేకపోయింది. తాము అధికారంలోకి వస్తే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు పీఆర్సీ పరిధిలోకి తీసుకొస్తామని, ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని, ఖాళీలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీల మీద హామీలు గుప్పించింది. దీంతో ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ మాటలనునమ్మారు. రెండున్నరేండ్లు గడిచినా కాంగ్రెస్ సర్కార్ ఆర్టీసీ గురించి పట్టించుకోవట్లేదు. ఆరు గ్యారెంటీల్లోని ఒక గ్యారెంటీ అయిన మహాలక్ష్మి పథకంలో ఒక భాగమైన 'మహిళలకు ఆర్టీసీలో బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం' తీసుకొచ్చింది. కానీ ఆర్టీసీకి ప్రభుత్వం నిధులు ఇవ్వటంలేదు. ఇప్పుడు కార్మిక సంఘాల జేఏసీ అడుగుతున్న డిమాండ్లలో ఫ్రీ బస్ పథకం నిధుల విడుదల అంశం కీలకమైనది కావడం గమనార్హం. మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆర్టీసీ లాభాల్లోకి దూసుకెళ్లిందని చెప్పుకొంటున్న ప్రభుత్వ పెద్దలు.. కార్మికుల సమస్యలు ఎందుకు పరిష్కరించటంలేదో చెప్పాలి. ఇకపోతే ఎన్నికల ముందు కాంగ్రెస్ నిరుద్యోగ మ్యానిఫెస్టోను ప్రకటించింది. తమ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని చిక్కడపల్లి లైబ్రరీకి తీసుకువచ్చి నిరుద్యోగుల్లో ఆశలు పెంచింది. ప్రియాంక గాంధీతో సరూర్‌నగర్ స్టేడియంలో యూత్ డిక్లరేషన్ ప్రకటించి నిరుద్యోగులను తమ వైపు తిప్పుకున్నది. 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగుల్లో ఆశలు కల్పించారు. అది నిజమని నమ్మిన ఎంతోమంది బస్సు యాత్రలు నిర్వహించి ఆ పార్టీకి అనుకూలంగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటు వేయడమే కాదు, ఏకంగా పత్తి చేలు, వ్యవసాయ బావుల వద్ద కూలీలు, రైతులను కలిసి, కాళ్లు మొక్కి కాంగ్రెస్‌కు ఓట్లు వేయించేలా తమ వంతు ప్రయత్నించారు. పదేండ్లపాటు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ నాయకులకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగమూ రాలేదు. ఇలా అనేక హామీలను ఇచ్చి, వాటిని మరిచారు. ఇప్పుడు గత ప్రభుత్వాన్ని తిట్టడం తప్ప రెండున్నరేళ్లుగా గట్టిగా చేసిన కార్యక్రమం ఒక్కటీ లేదు. హామీల అమలులో నిజాయితీ లేకుంటా గత బిఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుంది. పదేళ్లపాటు అధికారంలో ఉంటామన్న భరోసాకు ప్రజలు చెల్లచీటీ పలుకుతారని గుర్తించాలి.

## పడిపోయిన చికెన్ ధరలు

ఆదివారం వచ్చిందంటే చాలు నాన్‌వెజ్ ప్రియులు చికెన్, మటన్, ఫిష్ ను ఇష్టంగా కొనుగోలు చేసుకుంటారు.. కర్రీ, ఫ్రై తోపాటు.. పలు రకాల పద్ధతుల్లో వండుకుని తింటారు. అయితే.. సాధారణంగా అందరి కళ్లు ధర తక్కువగా ఉన్న చికెన్ వైపు మళ్లుతుంది.. నాన్ వెజ్ లో చికెన్ ను ఎక్కువగా వండుకుంటారు.. అయితే.. ఇటీవల భారీగా పెరిగిన చికెన్ ధరలు.. అనంతరం పడిపోయాయి.. మార్చిలో ఏకంగా 400 వరకు పెరిగి.. ఆ తర్వాత.. క్రమంగా దిగి వచ్చాయి.. ప్రస్తుతం ధర అమాంతం పడిపోయింది.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఏప్రిల్ 26 ఆదివారం లైవ్ బర్డ్ ఫామ్ రేట్ కేజీ రూ.105 లు పలుకుతోంది.. రిటైల్ రేట్ రూ.132 ఉంది. పోయిన వారంతో పోలిస్తే.. రూ.40 వరకు ధర తగ్గింది. కేజీ చికెన్ డ్రెస్డ్ ధర రూ. 191 నుంచి రూ. 220 మధ్య ఉంది.. స్కిన్‌లెస్ చికెన్ కేజీ ధర రూ. 218 నుంచి రూ. 230 వరకు పలుకుతోంది. అయితే.. ప్రాంతాలను బట్టి చికెన్ ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. దాదాపు తెలుగు రాష్ట్రాల్లో ఇవే ధరలు ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో కేజీ చికెన్ ధర రూ.260, 280 వరకు పలుకుతోంది. గుడ్లు రిటైల్ -- డజన్ (12) ధర రూ.72 గా ఉంది. అయితే.. మటన్ కేజీ ధర రూ.900 నుంచి రూ.1000 వరకు పలుకుతోంది.. అయితే.. ప్రాంతాన్ని బట్టి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. అయితే.. ఎండలు పెరుగుతుండటంతో.. ధరలు ముందు కూడా ఇదే విధంగా కొనసాగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు కోళ్ల ఫాం వ్యాపార నిపుణులు..

# డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం..



మొదటిపేజీ తరువాయి..

ఆయన ప్రశంసలు కురిపించారు. సీక్రెట్ సర్వీస్, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలు అత్యంత వేగంగా, ధైర్యంగా పనిచేశాయని కొనియాడారు. అలాగే ఈ ఘటనకు సంబంధించి అనుమానితుడిని పట్టుకున్నామని, ప్రస్తుతం పరిస్థితి సాధారణంగా ఉందన్నారు. తాను కార్యక్రమం కొనసాగాలని కోరుకుంటున్నానని, అయితే తుది నిర్ణయం భద్రతా సంస్థలు, అధికారులకే వదిలేశానని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఘటన తర్వాత కార్యక్రమ వాతావరణం పూర్తిగా మారిపోయిందని, ఇక ఇది మునుపటిలా ఉండదన్నారు. రాబోయే 30 రోజుల్లో ఈ కార్యక్రమాన్ని తిరిగి నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. బాల్‌రూమ్‌కు సరిగ్గా పైన ఉన్న గదిలో కాల్పుల ఘటన జరిగింది. శబ్దం వినగానే సీక్రెట్ సర్వీస్ సిబ్బంది వెంటనే అధ్యక్షుడు ట్రంప్, జేడీ వాన్స్‌ను చుట్టుముట్టి వేదిక నుండి సురక్షితంగా బయటకు తీసుకువెళ్లారు. వెలుగులోకి వచ్చిన కాల్పుల వీడియోలో, ట్రంప్ ముందే కాల్పులు జరిగినట్లు కనిపిస్తుంది.

ట్రంప్ వేదికపై కూర్చుని ఉన్న సమయంలోనే అకస్మాత్తుగా కాల్పులు జరిగాయి. వెంటనే భద్రతా సిబ్బంది ఆయనతో పాటు జేడీ వాన్స్, మెలానియా ట్రంప్, క్యాబినెట్ సిబ్బందిని అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. అందరూ క్షేమంగా ఉన్నారని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రక్షణశాఖ మంత్రి పీట్ హెక్సెత్, విదేశాంగశాఖ మంత్రి మార్కో రుబియోలు కూడా క్షేమంగా ఉన్నారని అధికారులు తెలిపారు.

కాల్పుల ఘటనపై డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా హ్యాండిల్‌లో పోస్ట్ చేశారు. వాషింగ్టన్‌లో సాయంత్రం చాలా గందరగోళంగా గడిచింది. సీక్రెట్ సర్వీస్, భద్రతా సంస్థలు అద్భుతమైన రీతిలో తమ పనిని చేశాయి. వారు చాలా ధైర్యాన్ని ప్రదర్శిస్తూ చురుకుగా వ్యవహరించి షూటర్‌ను పట్టుకున్నారు. మనం కార్యక్రమాన్ని కొనసాగించాలని నేను సిఫార్సు చేశాను, కానీ భద్రతా సంస్థల నిర్ణయం మేరకే మేం ముందుకు వెళ్లాం. ఈ కార్యక్రమం అనుకున్న విధంగా సాగలేదు. తరువాత దీన్ని మళ్లీ నిర్వహించాల్సి ఉంటుందని' పేర్కొన్నారు. ల్పుల ఘటనపై భారత్ స్పందించింది. ప్రజాస్వామ్యంలో హింసకు ఎలాంటి స్థానం లేదని, ఈ ఘటనను నిస్సందేహంగా ఖండించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. "వాషింగ్టన్ డీసీలోని హిల్టన్ హోటల్‌లో కాల్పుల ఘటనలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫస్ట్ లేడీ మెలానియా ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సురక్షితంగా ఉన్నారు. వారికి ఎలాంటి హాని కలగలేదని తెలియడంతో చాలా సంతోషించాను. వారు ఎల్లప్పుడూ సురక్షితంగా, క్షేమంగా ఉండాలని శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు, ఇలాంటి ఘటనలు ఎక్కడ జరిగినా వాటిని మనమంతా ఏకమై ఖండించాల్సిందే' అని నరేంద్ర మోదీ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. కాల్పుల ఘటనపై పాకిస్థాన్ స్పందించింది. ఈ కాల్పుల ఘటనను పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ఖండించారు. అధ్యక్షుడు ట్రంప్, ఫస్ట్ లేడీ మెలానియా ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, మంత్రులు అక్కడ వారందరూ సురక్షితంగా ఉన్నారనే సమాచారం ఉపశమనాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ హింసకు తావులేవదని, ఇలాంటి ఘటనల్ని ఉపేక్షించకూడదని కెనడా ప్రధాని మార్క్ కార్నీ అన్నారు. హింస దేనికీ మార్గం కాదని, దాని వల్ల ఏదీ సాధ్యంకాదని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ అన్నారు. . అధ్యక్షుడు ట్రంప్, ఆయన సతీమణి మెలానియా సురక్షితంగా ఉండటంపై హర్షం వ్యక్తం చేశారు. డొనాల్డ్ ట్రంప్, మెలానియా, జేడీ వాన్స్‌లపై దాడిని వెనెజులా అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ తీవ్రంగా ఖండించారు. శాంతిని సమర్థించే వారికి హింస ఎప్పటికీ మార్గం కాదన్నారు. ఈ దాడి తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని తైవాన్ అధ్యక్షుడు చింగ్ టె అన్నారు. ట్రంప్ సహా అందరూ సురక్షితంగా ఉన్నారని తెలియడంతో కాస్త ఊరట అనిపించింది.

### తెలంగాణలో ప్రారంభమైన

# సెల్ఫ్ ఎన్యుమరేషన్

మొదటిపేజీ తరువాయి..

తర్వాత మే 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు హౌస్ లిస్టింగ్ చేస్తారని వివరించారు. ఇందుకు 80 వేల మంది ఎన్యుమరేటర్లు అవసరం ఉన్నట్లు చెప్పారు.




మొత్తంగా జనగణన-2027ను మదర్ ఆఫ్ ఆల్ సెన్సెగా ఆమె పేర్కొన్నారు. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్లో మూడు కార్పొరేషన్లను ఒక యూనిట్‌గా తీసుకొని జనగణన చేపట్టనున్నట్లు కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ స్పష్టం చేశారు. సర్కిళ్లను చార్జులను నియమించనున్నట్లు సర్కిళ్లలోని డిప్యూటీ కమిషనర్లను చార్జ్ ఆఫీసర్లుగా ఉంటారని వెల్లడించారు. కోర్ అర్బన్ రీజియన్‌లో కంటోన్మెంట్‌తో కలుపుకొని 61 ఛార్జ్ ఆఫీసర్లు ఉంటారని ఆర్‌వీ కర్ణన్ కర్ణణ్ తెలిపారు. కమిషనర్లుగా సీఎంసీ, మల్కాజ్ గిరి కమిషనర్లు బాధ్యతలు నిర్వర్తిస్తారని తెలిపారు. మొత్తంగా తెలంగాణ రాష్ట్రంలో జరిగే మొట్టమొదటి జనగణనను పూర్తి పారదర్శకతతో చేపట్టనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరం అని పేర్కొన్నారు. మొదటి దశ వివరాల సేకరణ తర్వాత 2027లో ఫిబ్రవరిలో రెండో దశ చేపట్టి అప్పుడు వ్యక్తిగత సమాచారం సేకరించనున్నట్లు జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతి హోళికేరి తెలిపారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ 16 భాషల్లో అందుబాటులో ఉంటుందని, సమాచార భద్రతపై ఎలాంటి భయాందోళన చెందవద్దని హోళికేరి సూచించారు. జనగణనతో పాటే కులగణన ఉంటుందని తెలిపారు. , తొలివిడతలో ఇళ్లకు సంబంధించిన వివరాల నమోదు ఉంటుందని, మే 11 నుంచి జూన్ 19 వరకు నివాసాలపై మార్కింగ్ చేస్తామని, మూడు, నాలుగు రోజుల్లో నివాసాల మార్కింగ్ పూర్తి అవుతుందని వివరించారు. జనగణన కోసం 1855 నంబర్‌తో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశామని, ఉదయం 10 నుంచి సాయంత్రం 6 వరకు హెల్ప్‌లైన్ సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు.

జనాభా లెక్కలు సేకరిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి సహా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. స్వీయ ధ్రువీకరణలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ వివరాలను అధికారులు సీఎంకు వివరించగా, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా కుటుంబ వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనగణన డైరెక్టర్ భారతి హోళికేరి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, జాయింట్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ ప్రియాంక, ఐ అండ్ పీఆర్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జనగణన ప్రజల లెక్కలే కాదు, దేశానికి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికల కోసం దోహదం చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 2027లో జనగణనలో మొదటిసారి కులగణన జరుగుతుందన్న ఆయన, అందరూ పాల్గొనాలని సూచించారు. వివరాలు చెబితే సంక్షేమ పథకాలు తొలగిస్తారనే భయం వద్దని సూచించారు.

## ప్రజావాణి సేవలు విస్తరణ

మొదటిపేజీ తరువాయి..



అక్కడికక్కడే ప్రజలు ఇచ్చే అర్జీలు, అప్లికేషన్లు స్వీకరించి వేగవంతంగా వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నారు. జిల్లా స్థాయిలోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రతి వారం ప్రజావాణి ద్వారా ఫిర్యాదుల స్వీకరణను నిర్వహిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్‌కు, జిల్లా కేంద్రానికి వచ్చే బదులు ప్రజావాణి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ఎంసీహెచ్ ఆర్‌డీలో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సీఎస్ కె. రామకృష్ణారావుతో పాటు సీఎంవో అధికారులను ఆదేశించారు. వెంటనే రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభించాలని చెప్పారు. తరువాత దశలో మండల స్థాయికి ప్రజావాణిని విస్తరించాలని యోచిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో అధికారులకు పూర్తి అధికారాలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేయాలని, సంబంధిత విభాగాలకు పంపించడంతో పాటు పరిష్కార పురోగతిని ఆ వ్యక్తులకు తెలియజేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు ఉండాలని, తద్వారా అప్లికేషన్ పరిష్కారంలో ఆలస్యం జరగకూడదని చెప్పారు. ప్రజలకు నమ్మకంగా ఉండేలా ప్రజావాణి సేవలు అందించాలని, అప్పుడే ప్రభుత్వం నమ్మకం మరింత పెరుగుతుందన్నారు. ప్రజావాణి ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రియల్ టైమ్ మానిటరింగ్ ఉండాలన్నారు. ప్రతి స్థాయిలో ప్రజావాణికి ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని సీఎస్, ఉన్నతాధికారుల్ని ఆయన ఆదేశించారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి శాఖలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒకస్థాయిలో పరిష్కారం కాకపోతే, పైస్థాయి అధికారికి అర్జీ అందేలా ఆటో ఎస్కలేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి పారదర్శకంగా అమలు చేయాలని చెప్పారు. అవసరమైతే అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని అధికారులకు ఆయన సూచించారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఎలాంటి రాజీ ఉండకూడదని, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిరంతరం సమీక్షలు నిర్వహించాలన్నారు. పెండింగ్ ఫిర్యాదులపై స్పెషల్ ఫోకస్ పెట్టాలని చెప్పారు. డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిష్కార పురోగతి తెలుసుకునే వీలుండాలని, ఎక్కడైనా ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులుగా చేయాలని సూచించారు. ప్రజావాణి సేవలను వికేంద్రీకరించటంతో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతుందని, కిందిస్థాయిలోనే తక్కువ సమయంలోనే పలు సమస్యలు పరిష్కరించే వీలుంటుందని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు పెంచబోం

మొదటిపేజీ తరువాయి..

భయాందోళనలు సృష్టించేందుకు కొన్ని వర్గాలు చేస్తున్న తప్పుడు ప్రచారమని కొట్టిపారేసింది. ప్రస్తుతం ఎటువంటి ధరల పెంపు ప్రతిపాదన లేదని స్పష్టం చేస్తూ, ప్రజలను రక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ట్విట్టర్ ద్వారా వెల్లడించింది. అయితే, మార్కెట్ పరిస్థితులు విషమంగా ఉన్నప్పుడు ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి భారాన్ని తనపై వేసుకుంటుందా లేక ధరల పెంపుకే మొగ్గు చూపుతుందా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ప్రస్తుతానికి సామాన్యుడికి ఉన్న ఏకైక ఆశ.. పశ్చిమాసియా నెలకొన్న యుద్ధ వాతావరణం సద్దుమణగడమే. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తగ్గి, చమురు సరఫరా యథావిధిగా జరిగితేనే క్రూడాయిల్ ధరలు మళ్లీ 80 డాలర్ల స్థాయికి వచ్చే అవకాశం ఉంది. అప్పుడే ధరల పెంపు ముప్పు తప్పుతుంది. లేనిపక్షంలో, ఏప్రిల్ 29 తర్వాత చమురు సంస్థలు రోజువారీ ధరల సమీక్షను వేగవంతం చేసి, వినియోగదారుల జేబుకు చిల్లు పెట్టడం దాదాపు ఖాయమనిపిస్తోంది.

కాగా.. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు సామాన్యుడిని భయపెడుతున్నాయి. గడిచిన కొద్ది రోజులుగా క్రూడాయిల్ గ్రాఫ్ నిటారుగా పెరుగుతూ వస్తోంది. ఏప్రిల్ 24, 2026 నాటి గణాంకాల ప్రకారం బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 106 డాలర్ల మార్కును దాటింది. మార్చి నెలలో కేవలం 77 డాలర్ల వద్ద ఉన్న ధర, కేవలం నెల రోజుల వ్యవధిలోనే 35 శాతం పైగా పెరగింది. పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతలు తీవ్రమవ్వడం, ముఖ్యంగా ప్రపంచ చమురు సరఫరాలో 20 శాతం వాటా కలిగిన హార్ముజ్ జలసంధి వద్ద అనిశ్చితి నెలకొనడం వల్ల ముడిచమురు సరఫరాకు తీవ్ర విఘాతం కలిగింది. ఈ భౌగోళిక రాజకీయ పరిణామాలు భారత్ వంటి దిగుమతులపై ఆధారపడే దేశాలకు పెద్ద సవాల్‌గా మారాయి. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు వంద డాలర్లు దాటినా, దేశీయంగా ఇంధన ధరలు గత కొన్ని నెలలుగా స్థిరంగా ఉండటం వెనుక రాజకీయ వ్యూహం ఉంది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల చివరి విడత పోలింగ్ ఏప్రిల్ 29న ముగియనుంది. సాధారణంగా ఎన్నికల సమయంలో చమురు సంస్థలు ధరలను పెంచకుండా నిలిపివేయడం, పోలింగ్ ముగిసిన వెంటనే సర్దుబాటు పేరుతో ఒకేసారి భారం మోపడం గతంలోనూ పలుమార్లు జరిగింది. ఈసారి కూడా మే మొదటి వారంలో భారీ మార్పులు ఉంటాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం దేశీయ చమురు మార్కెటింగ్ సంస్థలు తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. తాజా నివేదికల ప్రకారం, ఈ సంస్థలు లీటర్ పెట్రోల్‌పై 20, డీజిల్‌పై సుమారు 100 వరకు అండర్-రికవరీ భరిస్తున్నాయి. ముడిచమురు ధరలు 120 డాలర్లకు చేరితే, ఈ నష్టాలను పూడ్చుకోవడానికి దేశీయంగా పెట్రోల్ ధరలను లీటరుకు 25 నుండి 28 వరకుపెంచాల్సి ఉంటుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. చమురు సంస్థలు ప్రతి నెలా దాదాపు 27,000 కోట్ల అదనపు భారాన్ని మోస్తున్న తరుణంలో, ఈ భారాన్ని వినియోగదారులపైకి మళ్లించకుండా ఉండటం అసాధ్యమని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

## మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ

మొదటిపేజీ తరువాయి..

ఇందుకోసం కొత్త పథకాన్ని ప్రారంభించింది. తొలుత ప్రతీ నియోజకవర్గంలో వెయ్యి మంది మహిళలకు 100 శాతం సబ్సిడీతో ఉచితంగా పంపిణీ చేయనుంది. ఆ తర్వాత విడతల వారీగా అర్హులైన మహిళలందరికీ అందించనుంది. మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. త్వరలోనే మహిళల నుంచి ఇందుకోసం దరఖాస్తులను ఆహ్వానించనుంది. అనంతరం లబ్ధిదారులను గుర్తించి కుట్టుమిషన్లు అందించనుంది. సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు మహిళల్లో స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడాలనే లక్ష్యంతో ఈ పథకం మొదలుపెట్టినట్లు ఆయన తెలిపారు. నైపుణ్యం కలిగిన బీసీ మహిళలను గుర్తించి టైలరింగ్‌లో స్వయం ఉపాధి కల్పించనున్నారు. వారికి టైలరింగ్ అవకాశాలను కల్పించి పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దనున్నారు. ఇందుకోసం ఆటోమేటిక్ కుట్టు యంత్రాలను ఉచితంగా ప్రభుత్వం అందించనుంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది మహిళలు దీని వల్ల స్వయం ఉపాధి పొందటంతో పాటు వారు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. త్వరలోనే మహిళల నుంచి దరఖాస్తులను ఆహ్వానించనున్నారు. అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. కలెక్టర్ల పర్యవేక్షణలో లబ్దిదారుల ఎంపిక జరగనుంది. కుట్టు మిషన్లు పంపిణీ చేయడమే కాకుండా మహిళలకు అవసరమైన ఇతర వనరులను సమకూర్చనున్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ పథకాన్ని అమలు చేయనున్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కుటుంబ సభ్యులు



**ఖానాపూర్ ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడమ బొజ్జు పటేల్ పెళ్లిరోజు సందర్భంగా శనివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని తన సతీమణి ధృపద కుమారులు తనీష్ పటేల్, నితీష్ పటేల్తో సీఎంను కలిసి శుభాశీస్సులు పొందారు ఈ పెళ్లి రోజుతో పది సంవత్సరాలు పూర్తైనట్లు ముఖ్యమంత్రికి వివరించారు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ దంపతులు కుటుంబ సభ్యులు సంతోషంగా మెలగాలని ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల గుండెల్లో మెలిగి,అభివృద్ధికి కృషి చేయాలంటూ ఆకాంక్షిస్తూ పెళ్లిరోజు శుభాకాంక్షలు సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

## జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భవేశ్ మిశ్రా





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్ 26, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్‌గా భవేశ్ మిశ్రా ఆదివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముందుగా జిల్లాకు చేరుకున్న నూతన కలెక్టర్‌కు పూర్వపు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్‌లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆర్డీవో రత్నకల్యాణి, జిల్లా అధికారులు జీవరత్నం, డా.రాజేందర్, శ్రీనివాస్, నరసింహ రెడ్డి, దయానంద్, భోజన్న, సుధాకర్, విజయలక్ష్మి, రమణ, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## మాజీ సింగరేణి కార్మికుడికి ఉత్తమ రైతు అవార్డు



**జైపూర్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** జైపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మాజీ సింగరేణి కార్మికుడు మెరుగు చంద్రయ్య వ్యవసాయ రంగంలో విశేష కృషి చేసి ఉత్తమ రైతుగా అవార్డు అందుకున్నారు. ఉద్యోగ విరమణ తర్వాత వ్యవసాయాన్ని ఆధారంగా తీసుకుని ఆధునిక పద్ధతులు అవలంబిస్తూ మంచి దిగుబడులు సాధించిన ఆయన ఇతర రైతులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. చంద్రయ్య తన పొలాల్లో పంటల విభిన్నీకరణ నీటి వినియోగంలో మితవ్యయం, సేంద్రీయ పద్ధతులపై దృష్టి పెట్టడం ద్వారా ఆదర్శ రైతుగా గుర్తింపు పొందారు. ఈ కృషికి గుర్తింపుగా ఆయన ను ఉత్తమ రైతు అవార్డుతో సత్కరించారు. కష్టపడి వ్యవసాయం చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని చంద్రయ్య ఉదాహరణగా నిలిచారని పేర్కొన్నారు. గ్రామంలోని యువ రైతులు ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడు శీలం వెంకటేష్, పాల్గొని చంద్రయ్యను అభినందించారు. గంగిపల్లి సర్పంచ్ సుందిళ్ల మల్లేష్, నర్సింగాపూర్ ఉప సర్పంచ్ ఎడ్ల అశోక్, పండుగ రాజన్న తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రయాణికులకు నీడ-ప్రజలకు చల్లని నీరు

### 11వ డివిజన్‌లో బస్ స్టాప్, చలివేంద్రం ప్రారంభం





**మంచిర్యాల, 26, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** ప్రయాణికులకు నీడను, ప్రజలకు చల్లని తాగునీటిని అందించాలనే లక్ష్యంతో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్‌లో పాత బాలాజీ వైన్స్ సమీపంలో నూతన బస్ స్టాప్ మరియు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సౌకర్యాలను మంచిర్యాల జిల్లా మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదివారం రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ సుదమల్ల హరికృష్ణ చొరవతో ప్రజల సౌకర్యార్థం ఈ ఏర్పాట్లు చేపట్టడం జరిగింది. ముఖ్యంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులకు విశ్రాంతి కోసం నీడతో పాటు చల్లని తాగునీరు అందించేలా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం విశేషం. ఈ సందర్భంగా కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం నాయకులు ఎల్లప్పుడూ ముందుండాలని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజాప్రతినిధులు మరింత చొరవ చూపాలని ఆమె సూచించారు. కార్పొరేటర్ సుదమల్ల హరికృష్ణ మాట్లాడుతూ, డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉత్సాహవంతులైన యువకులు, స్థానిక ప్రజలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లందును వారసత్వ పట్టణంగా గుర్తించాలి

– ఆళవందార్ వేణు మాధవ్




ఇల్లందు రైల్వే స్టేషన్ ( పాత చిత్రం)




సాండ్ ఫిల్టర్ డ్రింకింగ్ వాటర్ (పాత చిత్రం)






వేణుమాధవ్




నాటి సిహెచ్పి (పాత చిత్రం)

**మంచిర్యాల, 26 ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** ఇల్లందు పట్టణాన్ని వారసత్వ పట్టణంగా గుర్తించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ సింగరేణి యాజమాన్యంతో పాటు ప్రభుత్వాన్ని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు పట్టణం చరిత్ర, పరిశ్రమ, కార్మిక ఉద్యమాల పరంగా అపార ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని ఆయన పేర్కొన్నారు. సింగరేణి బొగ్గు గనుల పుట్టినిల్లుగా పేరుగాంచిన ఈ పట్టణాన్ని అధికారికంగా "వారసత్వ పట్టణం"గా ప్రకటించడం కాలానుగుణ అవసరమని అన్నారు. 1871లో భూగర్భ శాస్త్రవేత్త విలియం కింగ్ ఇక్కడ బొగ్గు నిల్వలను కనుగొనడం ద్వారా ఇల్లందు ప్రాధాన్యం ప్రారంభమైందని వివరించారు. అనంతరం 1886లో హైదరాబాద్ (దక్కన్) కంపెనీ లిమిటెడ్ గనుల తవ్వక హక్కులు పొందగా, 1889 ప్రాంతంలో వాణిజ్య తవ్వకాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. 1920 డిసెంబర్ 23న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ స్థాపించబడగా, 1945లో హైదరాబాద్ స్టేట్ ప్రభుత్వం సంస్థను స్వాధీనం చేసుకుందని గుర్తుచేశారు. ప్రస్తుతం ఈ సంస్థ తెలంగాణ మరియు కేంద్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగుతోందని చెప్పారు. ఇల్లందు గనులు కార్మిక ఉద్యమాలకు కేంద్రబిందువుగా నిలిచాయని, గనికార్మికుల హక్కుల కోసం జరిగిన పోరాటాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల ప్రజలతో ఈ పట్టణం సాంస్కృతిక సమ్మేళనంగా అభివృద్ధి చెందిందని అన్నారు. పర్యాటక అభివృద్ధికి ఇల్లందు రైల్వే స్టేషన్ పునరుద్ధరణ అత్యంత అవసరమని ఆయన సూచించారు. ఒకప్పుడు గనుల రవాణాకు కీలకంగా ఉన్న ఈ స్టేషన్ ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు. గతంలో ఈ స్టేషన్ నుంచే బ్రిటిష్ అధికారులు డోర్నకల్ వరకు వెళ్లి అక్కడి నుంచి విజయవాడ, హైదరాబాద్ వంటి నగరాలకు ప్రయాణించేవారని చెప్పారు. స్టేషన్ పునరుద్ధ రణలో భాగంగా ప్లాట్‌ఫారమ్‌లు, వేచి చూడే గదులు, శుభ్రత వంటి మౌలిక వసతులు మెరుగు పరచాలని, "సింగ రేణి వారసత్వ థీమ్"తో స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. గనుల చరిత్రను ప్రతిబిం బించే మ్యూజియం లేదా గ్యాలరీ ఏర్పాటు చేయాలని, ప్రధాన నగరాలతో రైలు సదుపాయాలు పెంచాలని, పర్యాటక ప్రాంతాలకు కనెక్టివిటీ మెరుగుపరచాలని కోరారు. ఇల్లందును వారసత్వ పట్టణంగా ప్రకటించడం ద్వారా చారిత్రక గనుల పరిరక్షణతో పాటు కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని అన్నారు. చరిత్రను కాపాడుతూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లే కీలక అడుగుగా ఇది నిలుస్తుందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇల్లందుకు తగిన గుర్తింపును ఇవ్వాలని, ఇది తెలంగాణ గర్వకారణంగా నిలుస్తుందని ఆళవందార్ వేణు మాధవ్ కోరారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్ 26, (ప్రజాజ్యోతి) :** కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆదివారం వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ముందుగా ఆయన పలువురు అధికారులు, సంఘాల నాయకులతో కలిసి వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ జయంతి వేడుకలలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ మున్సిపాలిటీకీ ఉపాధి పథకం పునరుద్ధరించాలి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్ మౌనిక
- జిల్లా అధ్యక్షులు రితిష్ రాథోడ్ బిజెపి కౌన్సిలర్లు



**ఖానాపూర్ ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీకి ఉపాధి హామీ పథకంతో పాటు పలు అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేసి అభివృద్ధికి కృషి చేయాలని బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ అంకం మౌనిక మహేందర్, కౌన్సిలర్లు సత్యవతి, అశోక్ సింధూజ ప్రకాష్ ఆదివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కలిసి పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఖానాపూర్లో అభివృద్ధి పనులకు కృషి చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. అయితే దేశంలో కొన్ని చిన్న మున్సిపాలిటీల్లో ఉపాధి హామీ పథకం తప్పనిసరి అనే డిమాండ్ నేపథ్యంలో ఈ విషయం కేంద్ర కేబినెట్ దృష్టికి వచ్చిందని త్వరలోనే నిర్ణయం తీసుకుంటానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖానాపూర్ మున్సిపల్ కైవసం చేసుకోవడంపై నిర్మల్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ ని పాలకవర్గ సభ్యులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో ఉపాధి హామీ పథకాన్ని తిరిగి పునరుద్ధరిస్తామన్న ఆమెని నిలిపేందుకు కేంద్రమంత్రి నీ కలిశామని జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ తెలిపారు 10 సంవత్సరాల క్రితం మేజర్ పంచాయతీగా 18 వార్డులతో 14 వేల ఓటర్లు ఉన్న ఖానాపూర్ ను మున్సిపాలిటీగా చేశారని అప్పటికే 4500 మంది ఉపాధి హామీ కూలి సభ్యులు ఉన్న ఖానాపూర్‌లో మున్సిపాలిటీ కావడం వల్ల ఈ పథకం అందకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు చిన్న పట్టణ మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ద్వారా కృషిచేసి ఖానాపూర్ ప్రాంత వాసులకు ఉపాధి హామి కల్పించాలని ఖానాపూర్ పట్టణం కేవలం 12 వార్డులతో 17వేల ఓటర్లు గల చిన్న మున్సిపాలిటీగా పరిగణలోకి తీసుకొని ప్రభుత్వంతో ఒప్పించి ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించేలా చూడాలని కిషన్ రెడ్డి ని ఈ సందర్భంగా కోరారు.

## ఘనంగా వాసవీ మాత జయంతి వేడుకలు

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం






**జన్నారం, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని భక్తాంజనేయ సహిత మహాలక్ష్మి దేవాలయంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీ వాసవి మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాసవీ మాత జయంతి సందర్భంగా వేద పండితులు గుండి గణేష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు,అర్చనలు,అభిషేఖాలు నిర్వహించారు. అనంతరం వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగ జాబితాలో చేర్చినందుకు గాను మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ సమీపంలో సీఎం రేవంత్ రెడ్డి మరియు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్రపటాలకు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జక్కు భూమేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకుల దైవమైన శ్రీ వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగ జాబితాలో చేర్చినందుకుగాను సీఎం రేవంత్ రెడ్డికి ఆర్యవైశ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్,వర్తక సంఘం అధ్యక్షుడు వోజ్జల వామన్, మండల ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ గోపాలకృష్ణ, వర్తక సంఘం సెక్రటరీ జక్కు రమేష్, కోశాధికారి శివరామకృష్ణ మరియు ఆర్యవైశ్య కుల పెద్దలు, సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ప్రస్తుత కాలంలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు,

## సాఫ్ట్ స్కిల్స్ సంపాదించడం ఎంతో అవసరం



**మంచిర్యాల, 26,ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో నిర్వహించిన "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" లో భాగంగా 7వ రోజు కార్యక్రమం ఆదివారం నాడు "నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల గుర్తింపు" అనే అంశంపై డా. ఎం. జ్యోతి (రాజకీయ శాస్త్ర విభాగం) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఎం. జ్యోతి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యాభివృద్ధి ఎంతో కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు సాఫ్ట్ స్కిల్స్ సంపాదించడం అత్యంత అవసరమని వివరించారు. నైపుణ్యంతో చేసే పని జీవనాన్ని సులభతరం చేసి మరింత సమర్థవంతంగా మారుస్తుందని, నైపుణ్యం లేని పని అసంపూర్ణంగా మరియు తక్కువ ప్రభావవంతంగా ఉంటుందని తెలిపారు. విద్య మరియు ఉపాధి మధ్య ఉన్న అంతరాన్ని నైపుణ్యాభివృద్ధి తగ్గిస్తుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కేవలం సాంకేతిక జ్ఞానం సరిపోదని, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలు వృత్తి అభివృద్ధికి కీలకమన్నారు. విద్యార్థులు స్వయం ఆధారితంగా మారి పోటీ సామర్థ్యాన్ని పెంపొందించు కోవాలంటే నిర్మిత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమా లలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. నైపుణ్యాధారి త అభ్యాసం సంపూర్ణమైన, అర్థవంతమైన మరియు స్థిరమైన జీవనోపాధికి పునాది వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమకు అనుకూలమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి వాటిలో చేరాల్సిన అవసరాన్ని స్పష్టంగా అర్థం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి మాత జయంతి వేడుకలు

### నిర్వహించిన జిల్లా పోలీసు యంత్రాంగం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్ 26, (ప్రజాజ్యోతి) :** వాసవి మాత జయంతి పురస్కరించుకుని ఈరోజు జిల్లా పోలీసు ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో వాసవి మాత చిత్రపటానికి జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పూలమాలలు అర్పించారు. శాంతి, ధర్మం, త్యాగానికి ప్రతీకగా నిలిచిన వాసవి మాత మహత్తర జీవితాన్ని స్మరించుకునే రోజు ఈరోజు అని తెలిపారు. వాసవి మాత చూపిన మార్గం సమాజానికి ఆదర్శమని, ధర్మం,న్యాయం కోసం జీవించాలనే సందేశాన్ని అందరికీ ఇస్తుందని జిల్లా పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంచిర్యాల నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చడానికే ఉచిత అంబలి పంపిణీ కేంద్రాల ప్రారంభోత్సవం

### మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు





**మంచిర్యాల, 26,ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చడానికే కృషి చేస్తున్నామని మంచిర్యాల మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. కీ.శే. శ్రీ కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉచిత అంబలి పంపిణీ కేంద్రాలను ఆదివారం ఆమె ప్రారంభించారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బస్టాండ్, మార్కెట్, ఐబీ చౌరస్తా, హమాలీవాడ, సిసిసి కార్నర్, శ్రీరాంపూర్ కాలనీ ప్రాంతాల్లో ఈ కేంద్రాలు ప్రారంభించారు. ప్రజలకు చల్లని అంబలి అందించడం ద్వారా వేసవిలో ఉపశమనం కల్పించడమే లక్ష్యమని ఉన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ధర్నా

- విద్య హక్కు చట్టం అమలు చేయాలని డిమాండ్
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపుకు మంచిర్యాల నాయకులు హాజరు



**మంచిర్యాల, 26, ఏప్రిల్ (ప్రజాజ్యోతి) :** ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఇచ్చిన పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా జిల్లా నాయకులు, కార్యకర్తలు కూడా ఆదివారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రు లపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య హక్కు చట్టం (ఆర్‌టీఈ)ను కచ్చితంగా అమలు చేయాలని, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలపై నియంత్రణ పెంచి, ఫీజుల నియంత్రణ కోసం స్పష్టమైన మార్గదర్శకాలు తీసుకురావాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో పలువురు జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొని, ప్రభుత్వానికి తమ డిమాండ్లను తెలిపారు.



## అహింస, ఆత్మగౌరవానికి ప్రతీక వాసవి మాత: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):
అహింస, ఆత్మగౌరవం, త్యాగనిరతికి ప్రతీకగా నిలిచిన పవిత్ర దేవతామూర్తి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కొనియాడారు. జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం వాసవి మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, వాసవి మాత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు అదనపు కలెక్టర్



(రెవిన్యూ) వినోద్ కుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాసవి మాత సమాజానికి ధర్మం, అహింస, సత్యం వంటి గొప్ప విలువలను బోధించిన మహనీయురాలని అన్నారు. ఆమె చూపించిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సేవాభావం పెంపొందించుకోవాలని, వాసవి మాత బోధనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, వాసవి మాత జయంతి వేడుకలు సమాజంలో సత్సంకల్పాలను పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఇతర ప్రజా సంఘాల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

- టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు డి మాధవరావు

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):
వనపర్తి జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసే



విషయంలో న్యాయం జరుగు తుందని టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు డి మాధవరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సహకారంతో జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు అక్రిడి టేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందేలా చూడాలని ఎమ్మెల్యేను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు మాధవరావు వెల్లడించారు.

## ఘనంగా వాసవి మాత జయంతి నిర్వహణ

గద్వాల ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):
తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష దశమి రోజున వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో,జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆదివారం వాసవి మాత జయంతిని ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.సతీష్ కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించి,వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆమె స్ఫూర్తిదాయక జీవన విధానాన్ని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వాసవి కన్యకా పరమేశ్వరి మాత అహింస,ధర్మం,త్యాగానికి ప్రతీకగా నిలిచారని తెలిపారు.ఆమె తన ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ సమాజానికి శాశ్వత మార్గదర్శకత్వాన్ని అందించారని పేర్కొన్నారు.ఆమె చూపిన సత్యం,న్యాయం,శాంతి మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు.వాసవి మాత అహింసా సిద్ధాంతం,ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచిందని,ఆమె




జీవితం త్యాగం,ఆత్మగౌరవం,సమాజ శ్రేయస్సుకు మార్గదర్శకమని వివరించారు.ప్రతి ఒక్కరూ ఆమె చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో శాంతి,న్యాయం నెలకొల్పడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మల్దకల్‌లో ఘనంగా వాసవి జయంతి వేడుకలు

మల్దకల్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):
మల్దకల్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం వాసవి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి 108 కలశాలతో క్షీరాభిషేకం,కుంకుమార్చన,మహా మంగళ హారతి నిర్వహించారు.వాసవి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తూ,భక్తులు ఆయనకు




పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం బైక్ ర్యాలీ చేపట్టి ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మనసాని నాగరాజు,బాదాం శ్రీనివాసులు,ఇల్లూరు గంగాధర్,ఇల్లూరు నాగరాజు,నరహరి వెంకటేష్,గనేకల్ వీరేష్,బాదాం లక్ష్మీ దేవమ్మతో పాటు ఆర్యవైశ్య సోదర సోదరీ మణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ లేఔట్ పై.. లోకాయుక్త కోర్టులో ఫిర్యాదు..?

- లోకాయుక్త నుంచి అక్రమ దారులకు నోటీసులు..!
- ఈనెల 28న లోకాయుక్త కోర్టు విచారణ జరుపనట్టు సమాచారం
- 293 సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రం 293 సర్వే లో అదే విధంగా బల్మూరు


Achampeta Town & Mandal,
Nagarkurnool District -509 375.
Cell No.9701754331.
Complainant
And
Sri Uday Kumar, Collector
Nagarkurnool District & 7 others.
Public Servants
To
Sri Jilakara Baleeshwaraiah S/o. Hussain,
R/o. H.No.23-26/1, Valapatla Colony,
Achampeta Town & Mandal,
Nagarkurnool District -509 375.
Cell No.9701754331.
Take notice that the Hon'ble Upa-Lokayukta has been pleased to pass orders on 9.3.2026 in Complaint No. 189/2026/B2 directed to appear for hearing along with copies of the documents.
Therefore, you are directed to appear in person before the Hon'ble Upa-Lokayukta on 28.4.2026 for hearing, without fail.
REGISTRAR

మండలం పోలిశెట్టి పల్లి గ్రామం సర్వేలోని...57 లో ఉన్న మొత్తం ఆరు ఎకరాల ఒక గుంట భూమిని సరిహద్దు రాళ్ళను అక్రమంగా తొలగించి, అక్రమ వెంచర్లు చేస్తున్నారని పట్టణంలో సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్న విషయం విధితమే... ఇదిలా ఉండగా పట్టణంలోని భూములను అక్రమంగా కబ్జాలు



చేస్తూ, వెంచర్లు నిర్వహిస్తున్నారని అచ్చంపేట వల్పట్ల కాలనీకి చెందిన జిలకర బాలీశ్వరయ్య ఈ అంశంపై లోకాయుక్త కోర్టుకు ఆశ్రయించారు. ఈ అంశంపై లోకయుక్త కోర్టుకి జిలకర బాలేశ్వరయ్య కొంతమంది ఉద్యోగులు మరియు కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు... సంబంధిత జిల్లాస్థాయి ఉన్నత అధికారులను లోపర్చుకొని కొంత మంది పేర్లమీద మార్పిడి చేసుకున్నారని పట్టణంలోని ఈద్గా సమీపంలో నాగర్ కర్నూల్ ప్రధాన రహదారి పై శ్రీ హర్ష ఎన్ క్లోవేస్ రేరా పేరిట వెంచర్లు చేశారని లోక్తాయుక్తలు ఫిర్యాదు చేశారు. ఈ అక్రమణా వెంచర్ పై లోక్తాయుక్త కోర్టు విచారణ చేపట్టి సంబంధిత వ్యక్తులపై నోటీసులు జారీ చేసినట్లు విశ్వాస నియమైనా సమాచారం. ఈ విచారణ కేసు ఈనెల 28వ తేదీన విచారిస్తున్నట్లు సమాచారం. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమాచారం ఇవ్వడం జరిగింది అని జిలకర బాలేశ్వరయ్య పేర్కొన్నారు. అదేవిధంగా అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ అచ్చంపేట పట్టణంలో అక్రమ వెంచర్లు పుట్టగొ దుగుల వెలుస్తున్న... పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజల నుంచి సద్విమర్శలు అనేకంగా ఉన్నాయి. ఇలాంటి ఆరోపణలు ఉన్న వెంచర్లపై.. ప్రజలు ప్లాట్లు కొంటె..? బాధ్యత ఎవరు వహిస్తారు? పట్టణ ప్రజల్లో చర్చ మొదలైంది..!

## "కలం-పాలన కలిసినపుడే సమాజానికి దిశ"

- జర్నలిస్టులు-రాజకీయ నాయకులు వేరు కాదన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి బ్యూరో )
మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం క్రౌన్ గార్డెన్‌లో నిర్వహించిన




సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు మరియు రాజకీయ నాయకులు వేరు కాదని, ఇద్దరూ సమాజ సేవకులేనని పేర్కొన్నారు. జర్నలిస్టులను తన కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని తెలిపారు. తాను చేస్తున్న సహాయ కార్యక్రమాలను వక్రీకరించి చూడొద్దని విజ్ఞప్తి చేసిన ఆయన, మంచి పనులను ప్రజలకు చేరవేయడం జర్నలిస్టుల బాధ్యత అని స్పష్టం చేశారు. అదే సమయంలో తప్పులు జరిగితే వాటిని సరిదిద్దే బాధ్యత కూడా మీడియాదేనని అన్నారు. "మీ కలానికి ముగింపు లేదు... రాజకీయాలు శాశ్వతం కాదు" అంటూ సమాజంలో మీడియా ప్రాముఖ్యతను ఆయన గుర్తుచేశారు. పాలమూర్ ప్రాంత ప్రశాంతత కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే, తాను ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. గర్భిణీల కోసం ప్రారంభించిన యెన్నం హెల్త్ కిట్ల పథకం కింద ఇప్పటివరకు 850 కిట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. యెన్నం హెల్త్ కార్డు ద్వారా అవసరమైతే ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ఉచిత వైద్య సేవలు అందిస్తామని చెప్పారు.
ప్రెస్ క్లబ్‌కు ప్రింటర్, కంప్యూటర్ అందించేందుకు హామీ ఇచ్చిన ఆయన, బాధ్యతలను విస్మరిస్తే సమాజానికి నష్టం కలుగుతుందని హెచ్చరించారు. జర్నలిస్టులు సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తారని, విలువలను కాపాడాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరిచేందుకు 20 వేల మందికి మార్పు తీసుకురావడం లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఏటీసీ సెంటర్‌లో నూతన సదుపాయాలు కల్పిస్తున్నామని, మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాల్లో ముందంజలో నిలపడం తన లక్ష్యమని చెప్పారు. నాయకులు సరైన మార్గంలో నడవడానికి ప్రజలు, జర్నలిస్టులు ఇచ్చే సూచనలు, సలహాలు ఎంతో కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.

## అక్షరాస్యత పెంపు కోసం విద్యార్థులు ముందుకు రావాలి:జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లాలో అక్షరాస్యత శాతం పెంపు కోసం విద్యార్థులు తమ చుట్టుపక్కల వారికి చదువు ప్రాముఖ్యతను తెలియజేస్తూ





అవగాహన కలిగించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు పిలుపునిచ్చారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో సంక్షేమ వారోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం "బడి బాట" కార్యక్రమాన్ని చేపట్టారు.గద్వాల పాత బస్టాండ్ నుంచి వివిధ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీని అదనపు కలెక్టర్ నర్సింగరావు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు.విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ,నినాదాలు చేస్తూ కృష్ణవేణి చౌరస్తా,రాజీవ్ మార్గం మీదుగా ర్యాలీ నిర్వహించి తిరిగి పాత బస్టాండ్‌కు చేరుకున్నారు.అనంతరం జరిగిన సభలో నర్సింగరావు మాట్లాడుతూ, జిల్లాపై ఉన్న అక్షరాస్యతలో వెనుకబాటు అనే ముద్రను తొలగించేలా ప్రతి పిల్లవాడు తప్పనిసరిగా చదువుకునేలా కృషి చేయాలని అన్నారు.విద్యార్థులు ఖాళీ సమయాల్లో చదువు తెలియని పెద్దలకు విద్య నేర్పే బాధ్యత తీసుకోవాలని సూచించారు.మధ్యలో చదువు మానేసిన వారు సార్వత్రిక ఎస్ఎస్సీ,ఇంటర్మీడియట్,ఇతర ఉన్నత విద్యా కోర్సులు కొనసాగించేందుకు ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు.పని చేస్తూనే చదువుకునే వీలును సార్వత్రిక విద్యాసంస్థలు అందిస్తున్నాయని వివరించారు. చదువు మనిషిని స్వయం సమర్థుడిగా మార్చి,జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని ఇస్తుందని ఆయన అన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థలు,వసతి గృహాల్లో అందిస్తున్న సౌకర్యాలపై విస్తృతంగా ప్రచారం చేస్తూ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.అనంతరం అధికారులు,విద్యార్థులు చదువు ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత,బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, ఏఎస్సిడబ్ల్యూఓ నాగరాజు,ధరూర్ ఎంఈఓ రవీంద్రబాబు,సెక్టోరియల్ అధికారులు మైఖేల్,ప్రసాద్,జ్యోతి,ఇతర అధికారులు,వార్డెన్లు,వసతిగృహాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన వాసవిమాత జయంతి ఉత్సవాలు

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మొదటిసారిగా శ్రీవాసవి మాత జయంతిని ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాలమేరకు ఆదివారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజావాణి ఆఫీస్ నందు జిల్లా క్రీడా శాఖ అధికారి శెట్టి వెంకటేష్ ఏవో శ్రీధర్ ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం నకు నారాయణ పేట జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సుంకు ఉమేష్ , రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధి కొత్త శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ వాసవి మాత జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, స్థానిక మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి కి , కల్వ సుజాత కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ జనరల్ సెక్రటరీ శ్రీ కట్టా సురేష్ , శ్రీనివాస్ శెట్టి,సతీష్ పాలాది,డాక్టర్ శివ ప్రసాద్, బొడ్డు శివప్రసాద్ పూరి వెంకటేష్,జగదీశ్ మరియు అనుపూర్ రఘునాథ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.....



## జనగణన 2027 స్వీయ జనగణనలో పాల్గొనండి: కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపు

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):
జనగణన 2027లో భాగంగా నిర్వహించనున్న స్వీయ జనగణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. ఆదివారం




ఆయన స్వయంగా సెల్ఫ్ ఎన్యూమరేషన్‌లో పాల్గొని తన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ప్రభుత్వం అందుబాటులో ఉంచిన వెబ్‌సైట్ https://se.census.gov.in ద్వారా స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు జరిగే ఈ మొదటి విడత స్వీయ జనగణనను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ప్రజల భాగస్వామ్యం ద్వారా ఖచ్చితమైన గణాంకాలు సేకరించడం సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు.

## మద్దతు ధర ప్రకటించిన 4 వేల కోట్ల రూపాయలు రైతులు నష్టపోయారు .

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)
కేంద్ర ప్రభుత్వం మద్ద ధరలు ప్రకటించినప్పటికి రైతులు ఈ యాసంగి పంటలో 4 వేల కోట్ల రూపాయలు నష్టపోయారని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ విమర్శించారు.
ఆదివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు . రైతు మద్దతు ధరలను నిర్ణయించి చట్టబద్ధంగా అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో లేకపోవడం కారణంగానే నేడు రైతులు 4వేల కోట్ల రూపాయలు మేర నష్టపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి




క్వింటాలకు 4 నుండి 5 కిలోల చొప్పున తరుగు చూస్తున్నారని వాటిని అరికట్టడంలో ప్రభుత్వ అధికారులు విఫలమవుతున్నారని అన్నారు.
అమెరికా భారత్ మధ్య వాణిజ్య ఒప్పందంలో భాగంగా రైతులకు తీవ్రంగా నష్టపోయే విధానాలపైన సంతకం చేయడం దారుణమని విమర్శించారు . ఇటీవల కొత్తగూడెంలో మూడు రోజులపాటు రాష్ట్ర మూడవ మహాసభలు విజయవంతంగా ముగిశాయని ఈ మహాసభల్లో రైతులకు సంబంధించిన 31 అంశాల పైన చర్చించి తీర్మానం చేయడం జరిగిందన్నారు.
భవిష్యత్తులో రైతు సంక్షేమం కోసం తమ సంఘం ఆధ్వర్యంలో సమరసిల పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.
రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు తో పాటు 28 మందితో రాష్ట్ర కార్యదర్శి వర్గమును ఏకగ్రీవంగా మహాసభలు ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు . రైతు భరోసా పథకాన్ని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకాన్ని వ్యవసాయ కూలీలకు అట్లనే కౌలు రైతులకు అమలు చేస్తానని తన ఎన్నికల మేనిఫెస్టో పేర్కొన్న నేటికీ అమలుకు నోచుకోవడం లేదని అన్నారు.
తెలంగాణ రైతు సంఘం నారాయణపేట జిల్లా కార్యదర్శి అంజిలయ్యా గౌడ్ మాట్లాడుతూ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూనిర్వశితులకు నష్టపరిహారం అందరికీ అందివ్వాలని డిమాండ్ చేశారు .
భూ నిర్వాసితులకు నష్టపరిహారం తో పాటు అర్హులైన వారందరికీ ఇల్లు స్థలాలు వారి పిల్లలకు గురుకుల పాఠశాలలో సైనిక పాఠశాలలో చదివేందుకు అవకాశం కల్పించాలని కోరారు
సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అందజేయని మిల్లులపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అవినీతికి పాల్పడిన మిల్లు యజమానులపై క్రిమినల్ కేసులు మోపాలన్నారు.
ఈ విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెగారి దస్తప్ప తదితరులు పాల్గొన్నా.

## వాసవీ మాత ఆశీస్సులతో సామాజిక సౌహార్దం వికసించాలి

- జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా వాసవీ మాత జయంతి వేడుకలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి బ్యూరో)
రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాసవీ మాత జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ మాత



చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్యాగనిరతి, ధర్మనిష్ఠ, సమాజహిత భావనలకు ప్రతిరూపమైన ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొనాలని కోరారు.
ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, డి.ఆర్.ఓ రాం రెడ్డి, డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ సువర్ణ రాజ్‌తో పాటు ఆర్య వైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంతం ప్రచారంతో ధార్మిక చైతన్యం

- హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- ప్రబోధా సేవా సమితి




**హసన్‌పర్తి,ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామంలో త్రైత సిద్ధాంతం ఆధారంగా భగవద్గీత ప్రచారం నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణను ప్రతి హిందువు తన బాధ్యతగా స్వీకరించాల్సిన అవసరం ఉందని ప్రబోధా సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం గ్రామంలో ఇంటింటా తిరిగి భగవద్గీత గ్రంథాలను పంపిణీ చేస్తూ ధార్మిక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి మాట్లాడుతూ, ప్రబోధానంద స్వామి ఆధ్యాత్మిక రంగంలో విశిష్ట సేవలు అందించిన గురువని తెలిపారు. త్రైత సిద్ధాంతాన్ని ప్రజల్లో వ్యాప్తి చేయడంలో ఆయన చేసిన కృషి విశేషమని చెప్పారు. సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా రెండువందలకు పైగా ప్రసంగాలు, వందకు పైగా గ్రంథాలను రచించి ప్రజలకు ఆధ్యాత్మిక మార్గాన్ని చేరువ చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, గోపికృష్ణ, రమేష్ చారి, రామస్వామి, రాహుల్ చారి, శ్రావణ్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, జ్యోతి, ప్రియాంక, సరిత, పద్మ, అద్వితీయ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం





**నడి కూడ ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి) :** జగద్గురు కాలజ్ఞాన కర్త శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం నడికూడ మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వైశాఖ శుద్ధ దశమి ఆదివారం రోజున వైభవంగా నిర్వహించారు. గణపతి పూజ, గోత్రనా మర్చనాలు, బ్రహ్మంగారి సంకల్పం మొదలుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామి వారి చిత్రపటానికి మాలాధారణ, గంధం, పసుపు కుంకుమలతో ప్రత్యేకంగా అలంకరించారు. విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మంగారి పూజా కార్యక్రమాలు యధావిధిగా ప్రతి సంవత్సరం సాంప్రదాయ బద్ధంగా చేపట్టడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి, గౌరవ అధ్యక్షుడు బెజ్జంకి వెంకటయ్య చారి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి, ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి, ప్రధాన కార్యదర్శి బండ్ల రాజు చారి, కోశాధికారి కడివెండి ప్రశాంత్ చారి, సహాయ కార్యదర్శి బండ్ల రమేష్ చారి, కమిటీ సభ్యులు క్రిష్ణాది సాంబయ్య చారి, కడివెండి రాజు చారి, విఘ్నేష్ చారి, పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్‌గా కందడి సంతోష్ రెడ్డి నియామకం




**ఏటూరు నాగారం ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర కమిటీలో ఐటీ సెల్ కన్వీనర్‌గా ఏటూరు నాగారం మండలం శివపురం గ్రామానికి చెందిన కందడి సంతోష్ రెడ్డిని నియమించారు.రాష్ట్ర కమిటీలో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఐటీ సెల్ కన్వీనర్‌గా నియమించిన కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవపురం లక్ష్మీనర్సయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం, ముఖ్యంగా డిజిటల్ వేదికల ద్వారా రైతు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కిసాన్ మోర్చా కార్యకలాపాలను మరింత బలోపేతం చేసే దిశగా తన వంతు పాత్ర పోషిస్తానని సంతోష్ రెడ్డి పేర్కొన్నారు.

## ములుగు జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భోర్కడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా నూతన కలెక్టర్‌గా భోర్కడే హేమంత్ సహదేవరావు జిల్లా కలెక్టరేట్‌లో అధికారికంగా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా సమగ్ర అభివృద్ధికి,ప్రజా సంక్షేమ పథకాల సమర్థవంతంగా అమలుకు ప్రాధాన్యతనిస్తామని తెలిపారు.జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాజుకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బాధవత్ నరేష్‌కు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం

- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జయరాం తండా (ఎస్ )గ్రామంలో ఆదివారం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హాస్పిటల్ లో చికిత్స తీసుకోని, ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న బాధవత్ నరేష్ అతని కూతురు ను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఐత రామ్ చందర్, సంకినేని ఎల్లస్వామి, చిలువేరు సాయి గౌడ్, ఐత జంపి, సాయి కిరణ్, బోయిని అనిల్ స్థానిక నాయకులు అయిన సర్పంచ్ గుగులోత్ రమేష్ ఉప సర్పంచ్ గోవింద్, పార్టీ ముఖ్య నాయకులు బాధవత్ బాలు, బాధవత్ సుమన్, బాధవత్ బాద్రు,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి 333వ ఆరాధనోత్సవం



**హనుమకొండ ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :** భద్రకాళి రోడ్డులో గల శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో 333వ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రుద్రప్రయాగకు చెందిన 111 సంవత్సరాల హిమాలయ యోగి శ్రీశ్రీ సంతు సదానందగిరి స్వామీజీ హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వామీజీ ఆధ్యాత్మిక ప్రవచనం అందిస్తూ, కడప జిల్లా బనగానపల్లెలో రవ్వలకొండ ప్రాంతంలో భూత, భవిష్యత్, వర్తమాన కాలజ్ఞానాన్ని ప్రజలకు తెలియజేసిన మహానుభావుడు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి అని తెలిపారు. ఆయన కుల, మత భేదాలు లేకుండా అన్నాజయ్య, సిద్దయ్య, కక్కయ్య, అచ్చమ్మ వంటి శిష్యులను స్వీకరించి సమానత్వాన్ని ప్రబోధించినట్లు వివరించారు. అలాగే కాళికాంబ పద్యరత్నాలను రచించి, స్వయంగా వీరభద్రుని విగ్రహాన్ని చెక్కి ప్రతిష్ఠించి, వడ్రంగి వృత్తి చేస్తూ అష్టాంగ యోగాన్ని సాధించి జీవసమాధిలో ప్రవేశించిన మహాయోగిగా ఆయనను కొనియాడారు.1608లో జన్మించిన వీరబ్రహ్మేంద్ర స్వామి వైశాఖ శుద్ధి నాడు సజీవ సమాధిలో ప్రవేశించి జగత్తు కల్యాణం కోసం యోగనిద్రలో ఉన్నారని స్వామీజీ పేర్కొన్నారు. అలాంటి మహనీయుని ఆరాధనలో విశ్వబ్రాహ్మణులందరూ భాగస్వాములు కావడం విశేషమన్నారు.మారేడోజు సదానంద చారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ, విశ్వకర్మ వసతి భవన్ ట్రస్ట్ చైర్మన్ రామోజు జయసాగర్, కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు బాలాజీ భద్రయ్య, భద్రకాళి స్వర్ణకార సంఘం అధ్యక్షులు రుద్రోజు సుగ్రీవచారి, చొల్లేటి కృష్ణమాచారి, పెండోటు సురేష్, పెంటయ్య చారి తదితరులు పాల్గొన్నారు.గంగు ఉపేందర్ శర్మ మాట్లాడుతూ.. ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని, విశ్వబ్రాహ్మణులు సంఘటితమై సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధ్యాన మండపం ప్రారంభోత్సవం కూడా నిర్వహించారు. వందలాది మంది విశ్వబ్రాహ్మణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భద్రకాళీ బ్రహ్మోత్సవాలు

- రథసేవ, అన్నదానం, హోమాలతో విశేషంగా మహాత్రిపురసుందరి అలంకారంలో భద్రకాళి అమ్మవారు
- గౌడ సంఘం ఆధ్వర్యంలో భద్రకాళీ ఘనంగ







**హనుమకొండ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళీ దేవస్థానం లో జరుగుతున్న శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఆదివారం తో ఎనిమిదవ రోజుకు చేరుకుని అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా ఉదయం గం. 04-00లకు అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించి, చతుస్థానార్చన అనంతరం హరిద్రోత్సవం, బలి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ రోజు ఉభయదాతలైన తెలంగాణ గౌడ సంఘం వారి ఆహ్వానం మేరకు అనేక మంది గౌడ కులస్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారి సేవలో పాల్గొన్నారు. భక్తులు పట్టుబట్టలు, పూలు, పండ్లు శిరస్సుపై ధరించి మేళతాళాలు, వేదమంత్రాల మధ్య ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు.అమ్మవారికి శోడషోపచార పూజ నిర్వహించి, అనంతరం స్నపనమండపంలో అభిషేకం చేశారు. వందలాది నారీమణులచే కుంకుమార్చన నిర్వహించబడింది. తదుపరి గ్రహమఖం, దుర్గా హోమం, లక్ష్మీ హోమాలు జరిపి హరిద్రోత్సవం, బలి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ బొనగాని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించబడింది.ముఖ్య అతిథులుగా బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీ జాజుల శ్రీనివాస్ గౌడ్, బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ బైరి రవికృష్ణ గౌడ్, యువజన సంఘం అధ్యక్షుడు శ్రీ ఎరుకొండ పవన్ గౌడ్, కార్పొరేటర్ శ్రీమతి పోశాల పద్మస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.సాయంకాలం అమ్మవారికి అర్చనలు, దీక్షా హోమం, బలిహరణ అనంతరం భద్రకాళి మహాత్రిపురసుందరిగా అలంకరించి రథసేవ ఘనంగా నిర్వహించారు. ఈ రథసేవ ఉమ్మడి వరంగల్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగింది. వందలాది భక్తులు పాల్గొని అమ్మవారి రథాన్ని లాగుతూ భక్తి పారవశ్యంతో మునిగిపోయారు. ఆలయ ప్రాంగణమంతా "భద్రకాళి శరణం మమ" నామస్మరణతో మారుమోగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ-రాజేశ్వరరావు దంపతులు తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ విషయాన్ని కార్య నిర్వహణాధికారి,సహాయ కమిషనర్ శ్రీమతి రామల సునీత తెలిపారు.

## ఏటూరునాగారం ఐటిడీఏ పిఓగా లెనిన్ వత్సల్ టొప్పో బాధ్యతల స్వీకారం



**ఏటూరునాగారం, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా ఏటూరు నాగారం ఐటిడీఏ ప్రాజెక్ట్ అధికారిగా 2021 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన లెనిన్ వత్సల్ టొప్పో ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఐటిడీఏ కార్యాలయంలో ఆయన రిపోర్ట్ చేసి విధుల్లో చేరారు.ఇప్పటివరకు మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా పనిచేసిన లెనిన్ వత్సల్ టొప్పో,తన అనుభవంతో ఐటిడీఏ అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తానని తెలిపారు.పరిపాలనలో అనుభవం కలిగినఆయనను గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కీలకమైన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా నియమించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.ఏటూరు నాగారం ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమం,విద్య, ఆరోగ్యం,మౌలిక వసతుల అభివృద్ధి వంటి పలు కార్యక్రమాలు అమలవుతున్నాయి.కొత్త ప్రాజెక్ట్ అధికారి బాధ్యతలు స్వీకరించి అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని అధికారులు గిరిజనులు భావిస్తున్నారు. ఐటిడిఏ కార్యాలయం పలు శాఖల ను పరిశీలించి శాఖల పనితీరు అడిగి తెలుసుకున్నారు.ఐటిడిఏ కార్యాలయం సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజలు గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ రాజ్ కుమార్,శ్రీనివాస్(మేనేజర్), ఏపీఓ నాగరాజు తదితరులు ఉన్నారు.

## రాయపర్తిలో ప్రారంభమైన 'స్వీయ గణన' (సెల్ఫ్ ఎన్యూమరేషన్)

క్షేత్ర స్థాయిలో పర్యటించి స్వీయ గణనపై అవగాహన కల్పించిన తాసిల్దార్ శ్రీనివాస్



**రాయపర్తి ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి :** రాయపర్తి,మండల పరిధిలోని రాగన్నగూడెం గ్రామంలో స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) కార్యక్రమాన్ని మండల తహసిల్దార్ ఎం.శ్రీనివాస్ ఆదివారం అధికారికంగా ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుండి ప్రారంభమైన ఈ ప్రక్రియలో భాగంగా, తహసిల్దార్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు.

**ముఖ్య అతిథుల సమక్షంలో.. :** ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,రాయపర్తి గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి పాల్గొన్నారు. వారు తమ వివరాలను నమోదు చేసుకోవడం ద్వారా గ్రామస్థులకు ఈ ప్రక్రియపై స్ఫూర్తిని నింపారు.

**తహసిల్దార్ సూచనలు :** ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ వివరాలను సెల్ఫ్ ఎన్యూమరేషన్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా పూర్తయ్యేలా క్షేత్రస్థాయి అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.

**పాల్గొన్న అధికారులు :** ఈ కార్యక్రమంలో మండల గిర్ధావార్లు (ఆర్ ఐ) చంద్రమోహన్, సంధ్యారాణి,ఎంపీఎస్ఓ (వీఆూ) కళ్యాణ్, జి.పి.ఓలు పూజారి సురేష్, సంజీవయ్య, కారోబార్ రామచంద్రయ్య మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం వేడుకలలో పాల్గొన్న టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి



**రాయపర్తి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలంలోని పేరికవేడు గ్రామంలో ఆదివారం నూతన గృహప్రవేశం వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. వల్లెపు అనిత--యాదగిరి మరియు దురిశెట్టి లక్ష్మి-యాకయ్య దంపతుల నూతన గృహప్రవేశం సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి వారికి పట్టువస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటిలో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. అనంతరం అదే గ్రామంలోని గుంటూరుపల్లి చిన్నారుల పంచెకట్టు వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, స్థానిక సర్పంచ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు..

## నూతన వధువరులను ఆశీర్వదించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఆదివారంబీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డ్ మెంబెర్ గాడిపెల్లి రాములు కూతురు ప్రత్యూష - రాజా అరవింద్ నిశ్చితర్థ వేడుకలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిఫ్ట్ ప్యాక్‌ను అందించి, శుభాకాంక్షలు తెలిపినా ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఐత రామ్ చందర్, గబ్బేట యాకయ్య, తాటికాయల కేతమ్మ, చిర్ర బిక్షపతి, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, లింగల శ్రీనివాస్, శివ కుమార్, ఐత జంపి, సాయి కిరణ్, బోయిని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎరువుల దుకాణాల బంద్



**పరకాల, ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి) :** డీలర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్లు సోమవారం బంద్ నిర్వహించను న్నారు. తెలంగాణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు పరకాల మండల డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతున్నారని పరకాల మండల అసోసియేషన్ అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎఫ్ఓఎల్ విధానం, లింక్ ప్రొడక్ట్స్ బలవంతపు విక్రయం, మార్జిన్ పెంపు, హెచ్ టి బిటి కాటన్, ఎక్స్‌పైరీ స్టాక్స్ వంటి సమస్యలు పరిష్కరించాలని డీలర్లు డిమాండ్ చేశారు. బంద్ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని దుకాణాలు మూసివేయనున్నారు. రైతులు, ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.

## ఆలయ చైర్మన్‌ను పరామర్శించిన నాగుర్ల





**పరకాల, ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి):** పరకాల మండలం మలక్కపేట ఆంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ అంబీరు మహేందర్ తండ్రి రాజేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందగా తన నివాసానికి వెళ్లి వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు.వారితోపాటు నాయకులు నవతా శివాజీ, మల్లారెడ్డి, వీరేశం, రాకేష్, ప్రభు, శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, భరత్, పవన్, అంజి బాబుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కల్లెడలో గడ్డివాము దగ్ధం.. రైతు ఆవేదన..



**పర్వతగిరి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన రైతు ఆదొండ సాయిలుకు చెందిన సుమారు 8 ఎకరాల గడ్డివాము అగ్నికి ఆహుతైంది. తెలియని కారణాలతో ఒక్కసారిగా మంటలు చెలరేగి, కొద్దిసేపట్లోనే మొత్తం గడ్డివాము కాలిపోయింది. ఈ ఘటనపై సాయిలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా నిప్పంటించి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనతో తనకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని వాపోయారు. స్థానికులు గమనించి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించి నప్పటికీ, అప్పటికే గడ్డివాము పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. సంఘటనపై సంబంధిత అధికారులకు సమాచారం అందించగా, దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతు సాయిలు కోరుతున్నారు.

## దళిత క్రైస్తవులపై దాడులు ఆపాలి

- పాస్టర్స్ ఫెలోషిప్ డిమాండ్



**ఏటూరు నాగారం ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** ములుగు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రేవా పి. ఎల్లేషా సుప్రీం కోర్టు తీర్పుపై స్పందిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ అట్రాసిటీ చట్టం వర్తించదని ఒక బెంచ్ ఇచ్చిన తీర్పు తుది నిర్ణయం కాదని, పూర్తి అవగాహన లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని ఆయన హెచ్చరించారు. దళిత క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, వారికి ప్రభుత్వం తగిన రక్షణ కల్పించాలని ఎల్లేషా డిమాండ్ చేశారు. అలాగే రెడ్డి, కమ్మ, కాపు వంటి ఫార్వర్డ్ కులాలకు కూడా బీసీ హోదా కల్పించాలని కోరారు. సమాజంలో అందరికీ సమాన న్యాయం జరగాలని ఆయన అన్నారు. కొంతమంది శక్తులు కావాలనే దళితుల హక్కులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. రాబోయే రోజుల్లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున సమావేశాలు నిర్వహించి, కేంద్ర ప్రభుత్వానికి నిరసనలు తెలియజేస్తామని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ద్వారా కల్పించిన మత స్వేచ్ఛను కేంద్ర ప్రభుత్వం పాటించడం లేదని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ మార్గదర్శకాలను గౌరవించాలని ఆయన పేర్కొన్నారు. దళిత క్రైస్తవులు, సంబంధించిన సుప్రీం కోర్టు తొలి బెంచ్ తీర్పును కొట్టివేయాలని జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ డిమాండ్ చేసింది.

## తగ్గేదేలే అంటూ...దంచి కొడుతున్న ఎండలు

నాంపల్లి, ఏప్రిల్ ,26(ప్రజా జ్యోతి):
మండల వ్యాప్తంగా తగ్గేదేలే అంటూ... ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయం 11 గంటలకే 40 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుంది. రద్దీగా ఉండే రహదారులు నిర్మానుష్యంగా మారిపోయాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తట్టుకోలేక పోతున్నారు.ఎండ తీవ్రం కావడంతో ప్రజలు ఇళ్లకు పరిమితమవుతున్నారు. ఎండ, ఉక్కపోత తట్టుకోలేక జనం విలవిలడుతున్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో నాంపల్లి ఆరోగ్యశాఖ



ఉపాధి హామీ పనులకు వెళ్ళే కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తుంది. ఎండలకు తిరగకుండా ఉంటేనే మంచిదని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వస్తే తలకు టోపీ లేదా టవల్ ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు.ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పనులు చేయవద్దని నీడపాటున ఉండాలి. లేత రంగు దుస్తులు ధరించాలి. దాహం వేయకపోయినా నీళ్లు ఎక్కువ తీసుకోవాలని తెలిపారు.వడదెబ్బ తగిలితే వెంటనే చల్లటి ప్రదేశానికి తరలించి, తడిగుడ్డతో ఒంటిని తుడవాలి. ద్రవ పదార్థాలు అందించాలన్నారు. ఎండ వేడి నుంచి ఉపశమనం పొందెందుకు ప్రజలు శీతల పానీయాల దుకాణాల వైపు పరుగులు తీస్తున్నారు.ఇంట్లో ఉక్కపోతతో ఉపశమనం పొందేందుకు కూలర్లు, ఫ్రిజ్లు కొనుగోలు చేస్తున్నారు.

## సేవలు చేస్తున్న నన్ను గుర్తించండి

జె ఏ సి చైర్మన్ ట్రాన్స్కో ఆసోసియే షెన్ అధ్యక్షుడు భాస్కర్

ఆలేరు ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి
ఆలేరు నియోజకవర్గనికి సేవలు చేస్తున్న నన్ను ప్రజలు గుర్తుంచుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పారునంది భాస్కర్ నియోజకవర్గ ప్రజలను కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ గ్రామాలలో అడిగిన వెంటనే విద్యుత్ సరఫరా చేస్తున్నారూ.అక్కడ అక్కడ ట్రాన్స్ఫర్ లు మంజూరు చేస్తూ రైతులకు అందుబాటులో ఉంటున్నారు.కొల్లూరు గ్రామానికి చెందిన వీరు గ్రామం లో ఏ సమస్య ఉన్న ముందుండి తిరుస్తున్నారు.చనిపోయిన కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేస్తూనరూ.అదేవిధంగా 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నరూ.ఇది అంత చూసి స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి జడ్పీటీసీ పోటీకి సిద్ధంగా ఉండమని అంటునారు అని అక్కడ అక్కడ చర్చ నడుస్తుంది.

## కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు గా మధు

ఆలేరు ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం లోని కుమ్మర్ల సర్వసభ్య సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా యువత విభాగం అధ్యక్షుడు జివిలికపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో కుమ్మర్ల మండల అధ్యక్షుడుగా ఇక్కుర్తి



గ్రామానికి చెందిన కొరుటూరి మధు ని ఎన్నుకోవడం జరిగినది .ప్రధాన కార్యదర్శిగా పచ్చర్ల ఉప్పలయ్య కోశాధికారిగా శనిగరం పరుశరాములు ను మండల యువజన విభాగం శనిగరం ప్రదీప్ ఏకగ్రీవంగా ఎన్నుకరు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండలంలో రాష్ట్ర వృతిదారుల ప్రధాన కార్యదర్శి గంగాధర్ జంగయ్య , కుమ్మర్లను రాజకీయంగా వృత్తిపరంగా అభివృద్ధి చెందాలని త్వరలోనే యాదాద్రి భువనగిరి జిల్ల కుమ్మర్ల భారీ బహిరంగ సభ సమావేశం ఏర్పాటు చేయనున్నారు అని పిలుపునిచ్చారు .అదేవిధంగా జిల్లా కార్యవర్గంలో ఆరు మండలాల ఇంచార్జ్ అసోసియేట్ అధ్యక్షుడు తాడూరి వెంకటేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ జిల్లా కోశాధికారి తాడుల ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షుడు దొమ్మాటి మహేష్ , యాదాద్రి భువనగిరి జిల్లా సలహాదారులు తాడూరు బాల శంకర్ చినగారి బలరాం గంగ దరి దయాకర్ పాల్గొని విజయవంతం చేసినారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

ఆలేరు ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలో కానీ విని ఎరుగని రీతిలో ఆర్టీసీ కార్మికులకు శుభవార్త తెలుపడం తో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్ర పాటలకు ఆదివారం పాలాభిషేకం చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్,వైస్ చైర్మన్ ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు ఎజాస్, ఐ ఎన్ టి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్,వట్టిపల్లి శ్రీనివాస్,ముదిగొండ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు




# ఫ్యూరీ ఫైడ్ వాటర్ తో ఆరోగ్యానికి మేలు

యువత స్వయం శక్తితో ఎదగాలి.
బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.

దేవరకొండ, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)
ఫ్యూరీ ఫైడ్ వాటర్ తో ఆరోగ్యానికి మేలు జరుగుతుంది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ



శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం దేవరకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ ఫ్యూరీ ఫైడ్ వాటర్ ఫిల్టర్ ల షాప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... యువత స్వయం శక్తితో ఎదగాలి అని ఆయన అన్నారు.ప్రభుత్వం యువతను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఫ్యూరీ ఫైడ్ వాటర్ ఫిల్టర్ ల షాప్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జార్పుల లోక్య నాయక్, నీల



రవికుమార్, ముత్యాల రవి, వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ,రత్నవత్ దేవోజీ, జెట్టి శంకర్ యాదవ్,ముత్యాల చంద్రశేఖర్, వడత్య బాలు,జమీర్ బాబా, ముదిగొండ హరిదాస్, తరి గోవర్ధన్, నేతల వెంకటేష్,నల్లగాసు కృష్ణయ్య, నగేష్, రామ్ యాదవ్,షాప్ యజమాని నీలం కొండల్ తదితరులు ఉన్నారు.

## డిగ్రీ, పీజీ కళాశాలల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి !

మోత్కూరు, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):
కళాశాలల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహాత్మా గాంధీ అసోసియేషన్ అధ్యక్షులు జి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ (మహాత్మా గాంధీ యూనివర్సిటీ) ఆధ్వర్యంలో ఆదివారం మోత్కూర్‌లో సాధారణ సమావేశం




నిర్వహించారు.
ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు బి. సూర్యనారాయణ రెడ్డి, అదే విదంగా మహాత్మ గాంధీ యూనివర్సిటీ అసోసియేషన్‌కు చెందిన కళాశాలల యాజమాన్యం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రస్తుత విద్యా పరిస్థితులు, కళాశాలల అభివృద్ధి, పరిపాలనా అంశాలు, విద్యార్థుల సంక్షేమం వంటి ముఖ్య విషయాలపై చర్చలు జరిపారు. ప్రధాన కార్యదర్శి సి.హెచ్ సత్యం గౌడ్ అసోసియేషన్ కార్యక్రమాలపై వివరాలు తెలియజేశారు. డిగ్రీ , పీజీ కళాశాలల యాజమాన్యాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం సకాలంలో ఇవ్వక పోవడం వల్ల చదువులు మానివేయడం జరుగుతుందని తెలిపారు. కోశాధికారి యస్. హన్మంతు యాదవ్ మాట్లాడుతూ భవిష్యత్ లో ప్రైవేట్ కళాశాల ఉనికి లేకుండా పోతుంది అని, కష్ట కాలంలో మనోధైర్యం కోల్పోరాదు అని, మేధావులను తయారు చేసే విద్య సంస్థలను నడపాలని కళాశాల మేనేజ్మెంట్ సంస్థలకు వివరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల ఫీజు బకాయిలను చెల్లించి కళాశాలల మనుగడను కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశములో డా. భాస్కర్ రావు, నరసింహారెడ్డి, బి శంకర్, మల్లేష్ యాదవ్, మహేందర్ రెడ్డి , నవీన్, నాగయ్య, ఆంజనేయులు, తదితర ప్రైవేట్ కళాశాలల యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు.

## ఆశయాల కోసం కమ్యూనిస్టు లు కడవరకు పోరాడుతారు

సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి

మర్రిగూడ, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి ):
ఆశపడి కొందరు రాజకీయాల్లోకి వస్తారని కమ్యూనిస్టులు ఆశయం కోసం కడవరకు పోరాడుతారని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం గట్టుప్పల మండల కేంద్రానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పెద్దగోని యాదయ్య స్మారక స్థూపావిష్కరణ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పార్టీ కార్యకర్తలతో కలిసి సూప ఆవిష్కరణ చేశారు.దేశ రాజకీయాల్లో కార్పోరేట్ పారిశ్రామిక వర్గాలు ప్రవేశించి రాజకీయాలను వ్యాపారంగా మారుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజా సేవే పరమావధిగా భావించే కమ్యూనిస్టులు చిరకాలం ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని అన్నారు. యాదయ్య తన జీవితకాలం కుటుంబం కన్నా పార్టీని ప్రాణంగా పెట్టి పని చేశాడని కొనియాడారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సందర్భంగా కోరారు.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ దోపిడీ లేని సమ సమాజ స్థాపనే దేయంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు.
యాదయ్య గట్టుప్పల ప్రాంతంలో కమ్యూనిస్టు భావజాలాన్ని బడుగు బలహీన వర్గాల ప్రజలకు వివరిస్తూ అనేక పోరాటాల్లో తనదైన పాత్ర పోషించాడని కొనియాడారు. వారి కుటుంబం కమ్యూనిస్టు కుటుంబంగా ఎదగడం సంతోషకరమని అన్నారు.
మూడు దశాబ్దాల కాలంగా తెలంగాణ ప్రాజెక్టుల సాధన కోసం సిపిఐ నిరంతర పోరాటాలు సాగిస్తుందని తెలిపారు. దిండి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల పూర్తి కోసం సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని సందర్భంగా పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా




నరసింహారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బి.లాలు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు,గణేష్, పరమేష్, రైతు సంఘం జిల్లా కోశాధికారి కంపే దుర్గయ్య,మండల నాయకులు రాపోలు సత్తయ్య,లక్ష్మయ్య, ముత్యం, దేంగే నరసింహ,పట్టణ కార్యదర్శి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

**నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి**
**కొనుగోలు చేసిన ధన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలి : జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్గొండ ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):
సరైన నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని







జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న జి. చెన్నారం, ఎస్. ఎల్. బి. సి మార్కెట్ యార్డ్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అదే విధంగా లల్లాయిగూడ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం నాణ్యత ప్రమాణాలను, తాలు, తరుగు, తేమ, తూకం, తూకం వేస్తే యంత్రాలు, రిజిస్టర్లు, అక్కడ ఏర్పాటు చేసిన నీడ, తాగునీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. ఆయా కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులతో పాటు, రైతులతో కలెక్టర్ మాట్లాడారు. తాలు, తరుగు వంటివి లేకుండా సరైన నాణ్యత ప్రమాణాలతో ధాన్యం వస్తే తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. నాణ్యత ఉన్నవి, లేనివి రెండు కలిపి మిల్లులకు పంపించవద్దని, వేరువేరుగా పంపించాలని సూచించారు. అలాగే ధాన్యం సేకరణలో మిల్లులకు పంపించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా చూసుకోవాలని సెంటర్ ఇన్చార్జిలను ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

## కొండమల్లేపల్లిలో వైభవంగా వాసవీమాత ఉత్సవాలు

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 26,( ప్రజా జ్యోతి) :
పట్టణంలోని ఆర్యవైశ్యుల ఇలవేల్పు అయిన వాసవీమాత జయంతి



వేడుకలను ఆదివారం పట్టణ, మండల, యువజన, వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ రోడ్డులోని వాసవీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, తేరటిపల్లి విఠల్, మిర్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక

25 ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 26,( ప్రజాజ్యోతి ):
వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరం లో 10వ, తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.నేటికీ 25ఏళ్ళు గడిచి సిల్వర్ జూబ్లీ కావడం విశేషం. ఈ సందర్భంగాపూర్వ విద్యార్థులు ఆనందో త్సవాల నడుమ అలనాటి పాఠశాల రోజులలో చేసిన చిలిపి చేష్టలు, అల్లరి పనులు,మధురానుభూతులను గుర్తుచేసుకు న్నారు. చాలా రోజుల తర్వాత ఒకచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు స్నేహపూర్వకంగాపలకరించుకొని, గత స్మృతులలను గుర్తు చేసుకొని ప్రస్తుతం చేస్తున్న వృత్తి,కుటుంబ విషయాలను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనంద పడ్డారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు,ఫిజికల్ డైరెక్టర్ మన్యం అంజిరెడ్డి, పూర్వ విద్యార్థులు తోపుచర్ల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మంగయాదగిరి, పాస్టర్ వేముల రాము, సామరాజు, వేముల లక్ష్మణ్, వేములరమేష్, మేడిమాలాకి , పుట్టల నాగయ్య,కోట వెంకన్న, సట్టు భాస్కర్,దైద గిరి, జే సైదులు,ఎం సునీత కవిత,భవాని, రేణుక, కలమ్మ, సైదులు, పండగ సైదులు,జి నాగారజు, తదితరులు పాల్గొన్నారు.



## భక్తి భావంతో ప్రారంభమైన వాసవి అమ్మవారి ఆలయ నిర్మాణం

★ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు

తుంగతుర్తి, ఏప్రిల్ 26,(ప్రజా జ్యోతి):
ఆర్య వైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణంలో ఆర్యవైశ్యులు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సదాచార్ ట్రస్ట్ చైర్మన్ వాసవి మాత ట్రస్ట్ సభ్యులు ఈగ దయాకర్





గుప్త అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో నిర్మించనున్న వాసవి మాత ఆలయం సమేత నగేశ్వర స్వామి, విగ్నేశ్వరుడు ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. వేద పండితుల మధ్య మంత్రోచ్చారణలతో వాసవి మాత భూమి పూజ కార్యక్రమాన్ని మండల ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్యులు మాట్లాడుతూ...వాసవి మాత ఆశీస్సులతో, భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నామని తెలిపారు. వాసవి మాత ఆలయ నిర్మాణంలో రాష్ట్ర, జిల్లా, మండల ,నియోజకవర్గం ఆర్యవైశ్యులు ప్రత్యేకంగా ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఇప్పటి వరకు ఆలయ నిర్మాణంలో ఆర్థిక సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యేంతవరకు ప్రతి ఒక్కరు ఐకమత్యంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల ఆర్యవైశ్య మహాసభ సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న, సీనియర్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఓరుగంటి అంతయ్య,తాటికొండ సీతయ్య, పాలవరపు సంతోష్, ఈగ లక్ష్మయ్య, చెర్విరాల మల్లయ్య, బుద్దా వీరన్న, మాశెట్టి వెంకన్న, గోపారపు సత్యనారాయణ, గుండా శ్రీనివాస్, బండారు నాగన్న, ఓరుగంటి సూర్య ప్రకాష్ ఓరుగంటి అశోక్, ఓరుగంటి సుభాష్, ఓరిగంటి శ్రీను, తల్లాడ చుక్కయ్య, ఈగ సోమయ్య, రామ నరసయ్య, తాళ్ల పెల్లి సత్యనారాయణ, బ్రహ్మాండపల్లి సోమయ్య , వివిధ మండలాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# కమ్మర్‌పల్లి 108 సిబ్బందికి కూలర్ పంపిణీ




**కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి )ఏప్రిల్ 26 :**కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న 108 సిబ్బందికి సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్ అండగా నిలిచారు. వేసవి తీవ్రత దృష్ట్యా సిబ్బంది పడుతున్న ఇబ్బందులను గుర్తించి, వారికి సొంత ఖర్చులతో ఆదివారం కూలర్‌ను వితరణ చేశారు.తమ కార్యాలయంలో ఎండల తాకిడి ఎక్కువగా ఉందని, విధులు ముగించుకుని రాగానే తీవ్ర ఇబ్బంది కలుగుతోందని సిబ్బంది సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన హారిక అశోక్, ఆదివారం 108 కార్యాలయానికి వెళ్లి కూలర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ ప్రాణదాతలుగా నిలుస్తున్న 108 సిబ్బందికి కనీస సౌకర్యాలు కల్పించడం తమ బాధ్యతని పేర్కొన్నారు. ఈ చిన్న సహాయం వల్ల వారు మరింత ఉత్సాహంతో పనిచేసే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ కోరికను మన్నించి వెంటనే స్పందించినందుకు 108 సిబ్బంది సర్పంచ్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సుభాష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సుధాకర్, రవి, భారత్ రెడ్డి, రమేష్‌తో పాటు 108 సిబ్బంది సాగర్, విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మేడేను జయప్రదం చేయండి

– సిపిఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్ పిలుపు



**కోటగిరి, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలో శ్రీ నలంద స్కూల్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మేడే ను జయప్రదం చేయండి అని వాల్ పోస్టులను ఆదివారం విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్నిదేశిస్తూ సిపిఐ మండల కార్యదర్శి ఏ విటల్ గౌడ్ మాట్లాడుతూ మే ఒకటి నా జరగబోయే మేడే ను కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు కోటగిరి మండల కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తా ఉదయం 10 గంటలకు ఏఐటీయూసీ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ కార్యకర్తలు సిపిఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్లగంగాధర్ ,గుడాల రాములు, రాజు, సాకలి రాజు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## కవిత పాంచజన్యం'కు బడ్జెట్ స్కూల్ అసోసియేషన్ మద్దతు

**ప్రజా జ్యోతి, బాల్కొండ :** కల్వకుంట్ల కవిత నూతన పార్టీ ఆవిర్భావం సందర్భంగా ప్రకటించిన 'పాంచజన్యం' అజెండాపై విద్యా వర్గాల నుంచి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లోనూ ఉచిత విద్యను అందిస్తామన్న ప్రతిపాదనను నిజామాబాద్ జిల్లా బడ్జెట్ స్కూల్ అసోసియేషన్ ప్రతినిధులు సాదరంగా ఆహ్వానించారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో చదువుకునే అవకాశం కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం చిన్న పాఠశాలలకు అండగా ఉంటూ ఈ విధానాన్ని అమలు చేస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, పాఠశాలల మనుగడకు భరోసా లభిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.కల్వకుంట్ల కవిత గారి విప్లవాత్మక ఆలోచనకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అసోసియేషన్ ప్రతినిధులు బడ్జెట్ స్కూల్స్ వ్యవస్థాపకులు డాక్టర్ షఫీ,జిల్లా అధ్యక్షులు.గిరి, కార్యదర్శి మిసిమి రవీందర్, కోశాధికారి జువ్వి హరీష్, బాల్కొండ మండల సెక్రటరీ భూస రత్నాకర్ తెలిపారు.

## మానవత్వం చాటుకున్న పాతూరి శేష్ కుమార్

– మంచి వైద్యం అందించాలని ఆదేశించిన సర్పంచ్ ధర్మతేజ





**బాన్సువాడ ఆర్ సి, ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** సమాజంలో ఇంకా మానవత్వం జీవించి ఉందని నిరూపించే ఘటన బీర్కూరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఒకప్పుడు సుసంపన్నమైన కుటుంబంలో జన్మించి, నలుగురికి అన్నం పెట్టే స్థాయిలో ఉన్న సవిత అనే మహిళ, జీవితంలో ఎదురైన అనూహ్య పరిస్థితుల కారణంగా నేడు రోడ్లపై అడుక్కునే దుస్థితికి చేరుకుంది. చిన్న వయసులోనే వివాహం జరగడం, అనంతరం కుటుంబ సమస్యలతో భర్తకు దూరమవడం వంటి కారణాల వల్ల ఆమె జీవితం దారితప్పింది. ప్రస్తుతం బీర్కూర్ గ్రామంలో నివసిస్తున్న సవిత, ఎండ తీవ్రతతో పాటు అనారోగ్యానికి గురై రోడ్డుపై ఒక దుకాణం ముందు కుప్పకూలింది. మోషన్స్, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు లోనైంది. ఈ పరిస్థితిని గమనించిన బీర్కూర్ గ్రామానికి చెందిన పాతూరి శేష్ కుమార్, వెంటనే స్పందించి ప్రజా జ్యోతి ప్రతినిధిని సంప్రదించారు. వారి సహకారంతో వెంటనే అంబులెన్స్ ఏర్పాటు చేసి, సవితను బీర్కూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. ఈ విషయం తెలుసుకున్న బీర్కూర్ సర్పంచ్ ధర్మ తేజ, ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎవరూ పట్టించుకోని పరిస్థితిలో ఉన్న ఒక నిరాధార మహిళకు సహాయం చేయడానికి ముందుకొచ్చిన పాతూరి శేష్ కుమార్ చేసిన సేవను గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. మానవత్వంతో స్పందించిన ఆయన సేవా అందరికీ ఆదర్శంగా నిలిచింది.


# శంకర్ గౌడ్ బలిదానంతో

## ఆర్టీసీ కార్మికుల పోరాటానికి విజయం దక్కింది



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 26. (ప్రజాజ్యోతి)** తెలంగాణ ఉద్యమ గడ్డపై మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆర్టీసీ కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై అలుపెరగని పోరాటం చేసిన చైతన్య ఉ ద్యమకారుడు శంకర్ గౌడ్ బలిదానం ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఒక అజేయమైన శక్తినిచ్చింది. సామాన్య కార్మికుడిగా, ఆర్టీసీ కుటుంబాలలో వెలుగులు నింపిన దీపంగా నిలిచిన శంకర్ గౌడ్ ప్రాణత్యాగం వృధా కాలేదు. ఆయన చేసిన ఆత్మబలిదానం పాలకుల గుండెలను కదిలించింది. ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమ్మె డిమాండ్లను ప్రభుత్వం ఎట్టకేలకు దిగివచ్చి, సానుకూలంగా స్పందిస్తూ అంగీకరించడం శంకర్ గౌడ్ త్యాగానికి దక్కిన తొలి విజయం.తెలంగాణ సామాజిక పోరాట చరిత్రలో గౌడుల పాత్ర ఎప్పుడూ పైభాగానే ఉంటుంది. సమాజంలో తలలో నాలుకలాగ ఉండే గౌడ బిడ్డలు అన్యాయంపై ఎదిరించడం, సమాజం కోసం ప్రాణాలను పణంగా పెట్టడం వారి రక్తంలోనే ఉంది. సర్వాయి పాపన్న గౌడ్ అందించిన వీరత్వ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న శంకర్ గౌడ్, తన తోటి కార్మికుల ఉ జ్వల భవిష్యత్తు కోసం తన జీవితాన్ని బలిపీఠంపై పెట్టారు. ఆయన మరణం తర్వాత కార్మిక లోకంలో ఉ ప్పెనలా ఎగిసిన నిరసన జ్వాలలు, ప్రభుత్వ మొండివైఖరిని వీడేలా చేశాయి.సమ్మెలో ఉంచిన న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఒప్పుకోవడం వెనుక శంకర్ గౌడ్ త్యాగఫలం స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కార్మికుల చర్చల ద్వారా వచ్చిన విజయం కాదు. ఒక వీరుడి రక్తతర్పణం, నిండు జీవితం బలి ఇవ్వడం ద్వారా సాధించుకున్న హక్కు.అయితే, ఈ విజయం ఆనందాన్ని ఇస్తున్నప్పటికీ, అమరుడు శంకర్ గౌడ్ కుటుంబాన్ని ఆవరించిన శోకం తీరనిది. ఆయన ప్రాణత్యాగం వల్ల కార్మిక లోకమంతా లబ్ధి పొందుతున్న తరుణంలో, ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడిపై ఉంది. శంకర్ గౌడ్ బలిదానాన్ని గౌరవిస్తూ, తోటి కార్మికులందరూ ఒక గొప్ప సంకల్పం తీసుకోవాలి. తమ డిమాండ్ల సాధన కోసం ప్రాణాలర్పించిన ఆ మహనీయుని కుటుంబానికి అండగా నిలవడానికి, ప్రతి కార్మికుడు తన ఒక రోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించాలి. ఇది ఆర్థిక సాయంగా కాకుండా, తమ కోసం ప్రాణమిచ్చిన సోదరుడికి ఇచ్చే అత్యున్నతమైన గౌరవంగా భావించాలి. శంకర్ గౌడ్ మరణం ఒక విషాదమే కావచ్చు, కానీ అది ఆర్టీసీ కార్మికుల ఐక్యతకు కొత్త నిర్వచనం చెప్పింది. ఈ పోరాటం ఎంతో మందికి స్ఫూర్తిని రగిలించింది. ప్రభుత్వాలను సైతం మోకరిల్లేలా చేసిన ఈ పోరాట స్ఫూర్తి కలకాలం నిలవాలి. గౌడల వీర చరిత్రలో శంకర్ గౌడ్ పేరు ఒక స్వర్ణాక్షరంగా నిలిచిపోతుంది. ఆయన ఆశయాల బాటలో నడుస్తూ, కార్మిక కుటుంబాల సంక్షేమానికి కట్టుబడి ఉండటమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి. ఆ అమరవీరుడి త్యాగాన్ని స్మరిస్తూ, ఆయన కుటుంబానికి అండగా నిలుద్దాం. ఆర్టీసీ కార్మిక లోకం ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఆ పోరాట స్ఫూర్తిని అచిరకాలం గుర్తుపెట్టుకోవాలి.

# జోర్ధార్‌గా కొనసాగిన శ్రీ నిమిషంభ దేవి జన్మ దిన ఉచ్చవాలు








**ప్రజా జ్యోతి,బాల్కొండ : "అలకొండ పురి రమ్య నగ్రె:** నవబి రావృతా ! తత్రేషా తు మహాదేవి నిమిషాంబా ప్రతి ష్ఠితా : !! (తొమ్మిది ఏతైనా నల్ల రాల్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ, వల్లకొండ,బాల్కొండ అనే గ్రామంలో మహా శక్తి అయిన శ్రీ నిమిషంబ దేవత పూర్వములోనే ప్రతిష్టించ బడినది) ఆదివారశ్రీ శ్రీ నిమిషంభ దేవి జన్మదిన సందర్భంగా శ్రీ నిమిషంబ దేవి ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం, గణపతి, చండి, రుద్ర హోమాలు జరిగాయి. అనంతరం ఆదిలాబాద్, నిజామాబాదు, నిర్మల్, జగిత్యాల, హైదరాబాద్ నుండి మహిళా మణులు హాజరై అమ్మ వారికి ఒడి బియ్యలు సమర్పించారు, అనంతరం ఆలయం ద్వారా అన్నదానం కార్యక్రమం జరిగింది.జన్మదిన సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు కానుకలు సమర్పించు కున్నారు.ధనలకొట నర్సయ్య వర్మ - విజయలక్ష్మి,

**గోత్రం : మైత్రేయ ఋషి**

మెట్పల్లి వాస్తవ్యులు ఆర్థిక సహాయం తో అన్నదానం జరిగింది.ఇది ఇలా ఉండగా అన్న దానం మహా దానం,నిత్యం చేస్తే పుణ్యఫలం, అన్నం లేనివారికి, దానం చేయడం మానవ ధర్మం, అని ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం నిత్యం దేవుని సేవించడం ఒకటే అని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావు ఈ సందర్భంగా భక్తులకు వివరించారు.మానవ జన్మ నెత్తి ఎంత సశీపాధించా వనేది కాదని శ్రీ నిమిషంబ దేవికి ఏం చేశావ నేది ముఖ్యమని, అలాగే సమాజం నీకేశీ ఇచ్చిందని కాదు, సమాజా నికి నీవేం చేశావానేది ముఖ్యం మని అయన భక్తులకు వివరిం చారు.

**భక్తులకు విజ్ఞప్తి**

జూన్ నెల 2026,టోకెన్ నం (76) మొదటి శుక్రవారం నుండి డిసెంబర్ 2026 నెల టోకెన్ నం (82) వరకు ప్రతి నెల మొదటి శుక్రవారాల్లో అన్నదానం చేయాలనుకునే కుటుంబాలు తమ కుటుంబ పేర్లు, గోత్రాలు మరియు కుటుంబ సమూహక గ్రూప్ ఫోటోలతో 9666759297 నంబర్‌కు ఫోన్ చేసి టోకెన్ నంబర్ పొందాలని ఆలయ సేవకులు కోరుచున్నారు.

**ఈ క్షేత్రానికి ఏలా చేరుకోవాలి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండలో కొలువై ఉన్న శ్రీ నామిషంభ దేవి హైదరాబాద్ పట్టణానికి 200 కిలోమీటర్ దూరంలో హైదరా బాద్ – నాగపూర్ జాతీయ రహదారి పై బాల్కొండ ఉంది.అతి సమీ పంలో ఆసియ ఖండం లో నే పెద్దల్పు అయినా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ 8 కి.మీ. దూరంలో కలదు.పవిత్ర శక్తి పీఠాలలో ఉత్తమ మైన శక్తి స్వరూపిణి అయిన శ్రీ నిమిషంబ దేవి అమ్మ వారిని దర్శించుకుని జీవన ముక్తి పోదాలని అసిసద్దామా..మరి.


## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకల నిర్వహణ

– వాసవి మాత త్యాగం, అహింసా మార్గం సమాజానికి ఆదర్శం: జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 26. (ప్రజాజ్యోతి)** శాంతి, ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: వాసవి మాత జయంతి వేడుకల్లో ఎస్పీ పిలుపు కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాతవారి చిత్రపటానికి పూలమాల సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వాసవి మాత త్యాగం, అహింసా మార్గం సమాజానికి ఆదర్శమని తెలిపారు. ఆమె చూపిన సత్యం, న్యాయం, శాంతి మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌహార్దం, నైతిక విలువలను పెంపొందించుకోవడమే వాసవి మాత జయంతి సందేశమని అన్నారు. అలాగే శాంతి, ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సమాజంలో న్యాయం, సౌహార్దం నెలకొల్పడంలో అందరూ తమ వంతు పాత్ర పోషించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. విలువలు ఉన్న సమాజమే శక్తివంతమైన దేశానికి పునాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నర్సింహా రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంతోష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొని మాత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.



## ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి సందర్భంగా ఫ్రూట్ బౌల్స్ పంపిణి

– 3000 వేల మందికి అందజేత



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 26. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారిక పండుగగా గుర్తించడంతో కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో అమ్మవారి జయంతి కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో 3000 వేల మందికి ఫ్రూట్ బౌల్స్ పంపిణి చేయడం జరిగిందని ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి,యువజన విభాగం అధ్యక్షులు ఎర్రం ఈశ్వర్ లు తెలియజేశారు.ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త సూచనల మేరకు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ సందర్భంగా ఐవిఎఫ్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా 3000 మందికి ఫ్రూట్ బౌల్స్ పంపిణీ చేయడం జరిగిందని,అమ్మవారు ప్రపంచానికి తెలియజేసిన అహింసా,సేవా మార్గం, త్యాగనిరతిని వైశ్యులందరూ కలిగి ఉండాలని,ఐక్యంగా ముందుకు వెళ్తే సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి సాధించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకటేష్, నంగునూరి కాశీనాథం,యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కౌడ ప్రవీణ్,ఎర్రం చరణ్ కుమార్,మోటుకూరి అమర్నాథ్, పశు పతి,రాకేష్,సంపత్,శ్యాం సుందర్,అఖిల్, గంగాధర్,సాయి తేజ, అన్వేష్, వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

### వైభవంగా బ్రహ్మంగారి ఆరాధన దినోత్సవ వేడుకలు



**ప్రజాజ్యోతి, బాల్కొండ :** బాల్కొండ మండల కేంద్రంలో గల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన దినోత్సవ వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మంగారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సుంకం దినేష్,సంఘ సభ్యులు యుగేందర్,కోటగిరి రమేష్,నరేందర్, సూర్య,ఆనంద్,అంజయ్య,యోగేశ్వర్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టరేట్లో ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 26. (ప్రజాజ్యోతి)** జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష శతమి నాడు వాసవి మాతా జయంతి ఉత్సవాలను రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా వాసవి మాతా జయంతి ఉత్సవం ఆదివారం నాడు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మధుమోహన్ జ్యోతి ప్రజ్వలన గావించి పూలమాల అలంకరించారు. ఈ కార్యక్రమం లో వైశ్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### బోధన్ సబ్ కలెక్టర్ బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది




**ప్రజాజ్యోతి బోధన్. ఏప్రిల్.26** నిజాంబాద్ జిల్లా బోధన్ సబ్ కలెక్టర్ వీధులు నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్ వికాస్ మా బదిలి చేశారు. జిహెచ్ఎంసి కమిషనర్ సబ్ కలెక్టర్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 2022. బ్యాచ్ కి చెందిన సంవత్సరం నరపాటు బోధన్ లో విధులు నిర్వహించారు అలాగే బాన్సాడ పనిచేస్తూ కిరణ్ మై రంగారెడ్డి జిల్లాకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లను బదిలీ చేశారు

### కోటగిరి చలో పెద్దయెత్తున గోమాత ధూమ్ ధామ్ ర్యాలీ

**కోటగిరి, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి** కోటగిరి మండల కేంద్రంలో ఓ హిందూ మేలుకో గోమాతను కాపాడుకో. నీ భావి తరాలను ఆదుకో నీ ధర్మాన్ని నిలబెట్టుకో. 27-4-2026, సోమవారం ఉదయం 8:00 గంటలకి శ్రీ విఠలేశ్వర మందిర్ నుండి ఎం.ర్.ఓ. ఆఫీస్ వరకు, హిందూ బంధువులు అంతా కుటుంబ సమేతంగా ఈ పవిత్ర కార్యక్రమం లో పాల్గొనగలరు.. ప్రతీ ఇంటినుండి కనీసం ఒక్కరైనా తప్పనిసరిగా ర్యాలీ లో పాల్గొనవలసిందిగా ప్రార్థన. హిందూ ఐక్యత వర్ధిల్లాలి.. గోమాత ను మనం జాతీయ మాత గా చూడాలి.. కోటగిరి లో పెద్ద ఎత్తున బృందావనం గోశాల నిర్మాణం జరగాలి. కోటగిరి ఆదర్శ గ్రామం గా మారాలి. మనం అంతా ఐక్యమత్యం తో ఉండాలి జై హింద్ జై గో మాతజాగో మాత రక్షణకై ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు.



# డి లిమిటేషన్ దక్షిణ భారతంలో 50 సీట్లు పెరుగుదల

– కాంగ్రెస్ పార్టీ అడ్డుపడడం శోచనీయం – మహిళా బిల్లును ముందుకు రాకుండా చేస్తున్న కాంగ్రెస్ – భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది



**ప్రజా జ్యోతి రామాయంపేట ఏప్రిల్ 26** ఆదివారం రోజున రామాయంపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ గారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు అడ్డుకోవడం అనేది చాలా బాధాకరం దీన్ని భారతీయ జనతా పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అదేవిధంగా డిలిమిటేషన్ లో మన దక్షిణ భారతదేశానికి ఎటువంటి నష్టం జరగదని మొత్తం దేశం మొత్తంలో కూడా 50 శాతం సీట్లు పైన పెంచడానికి కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వం ఒప్పుకున్నప్పటికీ అనవసరమైన రాద్ధాంతం చేసి డిలిమిటేషన్ ప్రక్రియను అడ్డుకోవడానికి భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు దేశాన్ని మోసం చేస్తున్నాయని మన తెలంగాణకు 10 నుంచి 12 వరకు పార్లమెంటు సీట్లు మరియు 60 నుంచి 70 ఎమ్మెల్యే సీట్లు పెరిగి 33 శాతం మహిళా రిజర్వేషన్ పేరిట సుమారుగా 65 మంది మహిళలు ఎమ్మెల్యేలుగా మన తెలంగాణ అసెంబ్లీలో అడుగుపెట్టే అవకాశం ఉన్న ఉండేది దాన్ని అడ్డుకొని మహిళలోకాన్ని మోసం చేశారని రాబోయే రోజులలో మహిళలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని వాల్దాస్ మల్లేశం గౌడ్ అన్నారు. ఈ డిలిమిటేషన్ ప్రక్రియ మళ్ళీ జరుగుతుందని రాబోయే పార్లమెంటు సమావేశాల్లో మహిళా బిల్లును మరియు డీలిమిటేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుందని అప్పుడు కచ్చితంగా బిల్లు పాస్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ డీలిమిటేషన్ ద్వారా మెదక్ జిల్లాలో రెండు నుంచి మూడు అసెంబ్లీ సీట్లు ఏర్పడతాయని ఆయన అన్నారు. రెండు గాని మూడు గాని ఏర్పడిన మన మెదక్ జిల్లాలో భారతీయ జనతా పార్టీగా జిల్లాలోనే మొదటి ప్రాధాన్యతగా రామాయంపేట నియోజకవర్గాన్ని ఏర్పాటుకు మేము కట్టుబడి ఉన్నామని ఎట్టి పరిస్థితుల్లో మెదక్ జిల్లాలో నియోజకవర్గాలు ఏర్పడితే మొదటి ప్రాధాన్యత రామాయంపేటకు ఇస్తామని రామాంపేట ను నియోజకవర్గం చేసే బాధ్యత మాదని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. గతంలో ఉండా రామాయంపేట నియోజకవర్గాన్ని పునర్ నియామకం కోసం తిరిగి రామాయంపేట ను నియోజకవర్గం గా ఏర్పాటు చేయుట కోసం భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ గారు చెప్పారు. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు 420 ఇచ్చి ప్రజలను మోసం చేసేదని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని తద్వారా డబ్బులు ఇంజన్ సర్కారు ఏర్పడి తెలంగాణను ఇంకా అభివృద్ధి పథంలోనికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో రైతాంగాన్ని విద్యార్థులను ఉద్యోగస్తులను అందరిని కూడా మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే ఆ టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టారని ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం లాగా అనేక అవకతవకలకు పాల్పడుతుందని అవినీతిలో కూరుకుపోయిందని ప్రజలను మోసం చేస్తుందని ఆర్టీసీ కార్మికుల బుతువులు తగులుతుందని ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వడానికే ఈ రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని వీరా మీద ఇచ్చిన పెన్షన్ ఇప్పటివరకు అతిగతి లేదని రైతుబంధు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని. ఆయన దుయ్యబట్టారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరిట ప్రజలను మోసం చేస్తుందని ఇచ్చిన ఒక్క ఏ ఒక్క ఆమెను కూడా అమలు చేయలేదని ఈ ప్రభుత్వం కచ్చితంగా మూల్యం చెల్లిస్తుందని రాబోయే రోజులలో ఈ ప్రభుత్వానికి మహిళలు ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం బొంద పెడతారని జిల్లా అధ్యక్షుడు వాలిదేస్ మల్లేశం గారు అన్నారు. రాబోయే రోజులలో భారతీయ జనతా పార్టీని ఆదరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ గౌడ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్ పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి మండల అధ్యక్షులు నవీన్ భారతీయ జనతా పార్టీ సర్పంచులు బక్కయ్య గారి యాదగిరి ఆకుల రమేష్ పట్టణ నాయకులు పబ్బ సత్యనారాయణ అక్కన్నపేట మాజీ ఎంపీటీసీ వెలుమల సిద్ధరాములు పట్టణ నాయకులు అనిల్ కటిక కార్తిక్ మండల ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్ పట్టణ నాయకులు రమణ భానుచందర్ నాగరాజు సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## షార్ట్ సర్క్యూట్‌తో ట్రాన్స్‌ఫార్మర్ దగ్ధం



**నర్సాపూర్ ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని పెద్ద చింతకుంట గేటు సమీపంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఆదివారం షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ నుండి ఎగిసిపడిన నిప్పురవ్వలు ఇటీవల యంత్ర సహాయంతో వరి కోయగా మిగిలిన ఎండు కొయ్యలకు మంటలు వ్యాపించడంతో కొంతమేర పంట వ్యర్థాలు కాలిపోయాయి. ఫేజ్ న్యూట్రల్ వైర్లు అల్లుకొని మంటలు ఎగిసిపడటంతో ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు విద్యుత్ మీటర్ పూర్తిగా కాలిపోయినట్లు లైన్మెన్ ఆంజనేయులు తెలిపారు. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక వాహనం సకాలంలో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేసింది.

## ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు





**అల్లాదుర్గం ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. అల్లాదుర్గం మండల కేంద్రంలో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారికి ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కంచరి నర్సింలు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో భజన కార్యక్రమాలు ఘనంగా జరిపారు.

## దళారుల నమ్మిన మోసపోవద్దు

– మార్కెట్ కమిటీ చైర్మన్ – దేవులపల్లి యాదగిరి



**నంగునూర్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):-** రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరలు పొందాలని ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు ఆదివారం నాడు మండల పరిధిలోని బద్దిపడగా గ్రామం లో పాలమకుల పిఏసిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చెసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులందరూ తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరలను పొందాలన్నారు రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలన్నరు. సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ అన్నారు. కార్యక్రమంలోమండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పేట శంకర్, గ్రామ సర్పంచ్ మంద లక్ష్మి రాజు, జూఖిఎం కార్యదర్శి రాజేందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాగు శ్రీకాంత్ యాదవ్. ఉపసర్పంచ్ రేపాక రాజేందర్, పంచాయతీ కార్యదర్శి రాజు నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, పవన్,మరియు డైరెక్టర్లు ,తిపని రాజేశ్వర్,గాండ్ల రమేష్, ఐలయ్య, రంగు రజిత అశోక్ గౌడ్, రంగారెడ్డి, జీవన్ నాయక్,ఆవుల నాగరాజు, కైతి రమేష్, సమ్మి బాబు,తిరుపతి,రాజశేఖర్ రెడ్డి,లాలు నాయక్,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల ఐక్యతే మల్కాపూర్‌కు ఆదర్శ గ్రామ గుర్తింపు

– సర్పంచ్ ఆంజనేయులు గౌడ్





**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 26:** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 398వ వారంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. రాక్ గార్డెన్ పరిసర ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేస్తూ ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించారు. సిసి రోడ్లను శుభ్రపరచి గ్రామానికి కొత్త అందాన్ని తీసుకొచ్చారు.గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నామని సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ప్రజల సహకారంతో మల్కాపూర్ ఆదర్శ గ్రామంగా నిలుస్తోందని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి, మాజీ సర్పంచ్ మహాదేవి నవీన్ యాదవ్, ఫ్యాక్స్ మాజీ డైరెక్టర్ గోపి, వార్డు సభ్యులు జిన్న కృష్ణ, వేణుగోపాల్, మేకిన్ యువత, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కొడిపల్లిలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు





**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 26** కౌడిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ అభయ రామాలయంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కౌడా శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో వాసవి శ్రీ కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు శ్రీ అభయ రామాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి ఆలయ పూజారి పనింద్ర శర్మ వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కౌడా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ మన కులదైవం ఆడపడుచు గా ఆరాధించబడిన మాత వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి వాసవి శ్రీ కన్యకాపరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం అర్షించదగ్గ విషయమని అన్నారు. ఆర్యవైశ్యుల ఆర్థిక అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉడతా వెంకటేశం గుప్తా, నాయకులు ఉడుత మురళి గుప్తా, ఉడుత రాజు గుప్తా,నాన్ల వెంకటేశం గుప్తా, బచ్చు సంతోష్ గుప్తా, ఉడుత రవీందర్, ఉడుత శ్రీనివాస్ గుప్తా, బాలకిషన్ గుప్తా, సిద్ధిరాములు గుప్తా, కాశెట్టి శ్రీనివాస్ గుప్తా, బాలరాజ్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, కుర్మా లక్ష్మణ్, చుక్కాపురం ప్రశాంత్ గుప్తా, నర్సింలు గుప్తా, శ్రీధర్ గుప్తా, సంగమేశ్వర్ గుప్తా, శేఖర్ గుప్తా, సంతోష్ గుప్తా, మురళి గుప్తా, లక్ష్మీనారాయణ గుప్తా, భూషణం గుప్తా, ఆర్యవైశులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మహనీయుల ఉత్సవ సభను ఘనంగా నిర్వహించాలి

– కరపత్రాన్ని విడుదల చేసిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**అక్బరుపేట్/ భూంపల్లి, ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి)** ఈ నెల 30న దుబ్బాక మండలం చీకోడ్ గ్రామంలో నిర్వహించనున్న మహనీయుల ఉత్సవ సభ కర పత్రాన్ని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య భూంపల్లి, అక్బర్ పేట మండల కేంద్రంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మహనీయులను గుర్తు చేసుకోవడం మంచి పరిణామమన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే సామాజిక విప్లవానికి నాంది పలికారని, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన చేసి పేదలకు హక్కులను కల్పించి సామాజిక హోదాను కల్పించారని, బాబు జగ్జీవన్ రామ్ దేశంలోనే మొట్టమొదటి దళిత ఉప ప్రధానిగా ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేశారు. సమాజంలో అంతరాలు ఉండొద్దని మహనీయులు కలలు కన్నారని వారి కళలు సాకారం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకోవడానికి చీకోడ్ లో చేపట్టిన బృహత్తర కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అస యాదగిరి, మాజీ సర్పంచ్ లు తౌడ శ్రీనివాస్, బండమీద మల్లన్న, ప్రముఖ కవి, గాయకుడు నర్సింలు, ఇనుప సురేష్ , కన్జుమర్ ఫోరం అధ్యక్షుడు కుంబాల రవి, టెలికం బోర్డు సభ్యులు వనం కనకయ్య, నాయకులు కమ్మరి శ్రీనివాస్, ఇనుప శ్రీకాంత్, రమేష్, బండ రామ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## నేడే బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం

– భారీ హాజరుతో జెండా ఆవిష్కరణను విజయవంతం చేద్దాం
– బీఆర్ఎస్ తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు సతీష్ చారి

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 26 :** సోమవారం జరగనున్న భారత రాష్ట్ర సమితి 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం.మన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు,



మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 16 వార్డులలోని చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, బీఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని బీఆర్ఎస్ తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు సతీష్ చారి కోరారు.ఉదయం 10:00 గంటలకు నర్సాపూర్ చౌరస్తా, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమాన్ని ఘన విజయం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## మున్సిపల్‌లో జన గణనకు సంబంధించిన స్వీయ గణన ప్రారంభం

– స్వీయ గణనలో వివరాలు తెలియజేసి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరాం సంగీత
– ప్రతి ఒక్కరూ సహకరించాలి – మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్





**దుబ్బాక ప్రతినిధి , ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** జన గణన–2027కు సంబంధించి తొలి దశలో నేటి నుంచి మే 10 వరకు ప్రజలే స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునేలా స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) ప్రక్రియను ఆదివారం దుబ్బాక పట్టణంలో మున్సిపల్ చైర్పర్సన్ శ్రీరాం సంగీత, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు మున్సిపల్ చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత నివాసంలో స్వీయ గణనలో భాగంగా వారి కుటుంబ సభ్యుల వివరాలను, ఇతర అంశాలను అడిగి, ఆన్లైన్లో నమోదు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ... జనాభా లెక్కల్లో భాగంగా నేడు ప్రారంభించిన స్వీయ గణనలో తొలి రోజు మున్సిపల్ లోని పాలకవర్గం సభ్యులందరూ తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకున్నారని తెలిపారు. స్వీయ గణనలో మున్సిపల్ ప్రజలందరూ తప్పనిసరిగా భాగస్వాములు కావాలని కోరారు. దేశంలో తొలిసారిగా కాగిత రహితంగా డిజిటల్ విధానంలో జరుగుతున్న జనగణ కార్యక్రమంలో తొలి దశల్లో ఇండ్ల జాబితా గణన, గృహాల స్థితి, ఇతర వివరాలను స్వయంగా నమోదు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. వావ.షవఅంబం.ప్రశీజ.ఱఅ పోర్టల్ లింక్ ఓపెన్ చేసి, సెల్ ఫోన్ నెంబర్ ద్వారా ఓటిపి సహాయంతో లాగిన్ కావాలన్నారు. అందులో ఇచ్చిన 34 అంశాలకు అనుగుణంగా వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత స్వీయ గణన ఐడి(ఎస్ఈ–ఐడి) ఎస్ఎంఎస్ రూపంలో వస్తుందని తెలిపారు. గణన సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు ఈ ఎస్ఈ– ఐడి చూపించి వివరాలు ధ్రువీకరించుకోవచ్చన్నారు. స్వీయ గణన ద్వారా సమర్పించిన సమాచారం గోప్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టెంట్ సంధ్య, ఎన్యుమరేటర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు





**చేర్యాల ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):**చేర్యాల మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వైశ్యభవనంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు.అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజల నిర్వహించిన అనంతరం, అమ్మవారి పల్లకి సేవను పట్టణ పురవీధుల గుండా ఆర్యవైశ్య భవనం వరకు శోభాయాత్రగా నిర్వహించారు. ఆర్యవైశ్య భవనంలో పురోహితులు గణేశ పూజ, వాసవి అభిషేకం, అష్టోత్తర శతనామావళి మరియు కుంకుమ పూజలను శాస్త్రోక్తంగా జరిపించారు.మహిళలు పెద్ద సంఖ్యలో కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం వాసవి పారాయణం, చాలీసా పఠనం చేశారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్, తడక లింగం, శేరి బాల నారాయణ, ఉప్పల నాగరాజు, మంచాల కొండయ్య,తేరాల శ్రీనివాస్, దిడిగం నర్సింహులు, తాళ్లపల్లి శ్రీనివాస్, ఓరుగంటి శ్రీకాంత్, పెద్ది రమేష్ మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు స్ప్రింక్లర్లు దగ్ధం

– ఆదుకోవాలని రైతన్న వేడుకోలు



**చిన్నకోడూరు, ఎప్రిల్26, (ప్రజాజ్యోతి):-** ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకొని స్ప్రింక్లర్ పైపులు దగ్ధమైన ఘటన మండల పరిధి చంద్లాపూర్ లో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చిగురు యాదగిరికి వ్యవసాయ పొలంలోని ట్రాన్స్ఫార్మర్ సమీపంలో స్ప్రింక్లర్ పైపులను ఉంచాడు. ఆదివారం నాడు ప్రమాదవశాత్తు నిప్పురవ్వలు ఎగిసిపడి పైపులపై పడటంతో 80 పైగా పైపులు 20 స్ప్రింక్లర్లు కాలి బూడిద అయ్యాయి. వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న తమకు ఎంతో నష్టం ఏర్పడిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తమ గోడును అర్థం చేసుకొని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు చిగురు యాదగిరి కోరాడు.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న బోర్ వెల్ లారీ

– బస్సు ఎడమ బాగం ధ్వంస
– ప్రయాణికులకు తప్పిన ప్రమాదం



**నర్సాపూర్, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ పట్టణ కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం పెను ప్రమాదం తప్పింది. అదుపుతప్పిన బోర్ వెల్ లారీ ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది. స్థానికుల కథనం ప్రకారం.. గజ్వేల్ డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు సంగారెడ్డి నుండి గజ్వేల్ వైపు వెళ్తోంది. ఈ క్రమంలో బస్సు పట్టణంలోని ప్రయాణ ప్రాంగణానికి వచ్చే సమయంలో, హైదరాబాద్ వైపు నుండి సంగారెడ్డి వైపు వెళ్తున్న బోర్ వెల్ లారీ ఎదురుగా వచ్చి బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాద ధాటికి బస్సు ఎడమవైపు భాగం పూర్తిగా ధ్వంసమైంది. బస్సులో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ప్రమాద సమయంలో బస్సులో ఉన్న ఓ మహిళకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. అదృష్టవశాత్తు ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పట్టణ నడిబొడ్డున ఈ ఘటన జరగడంతో ట్రాఫిక్ కొద్దిసేపు నిలిచిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

## ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

– ఎమ్మెల్యే టీఆర్ఆర్



**పరిగి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకల్లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వాసవి మాత జయంతిని ప్రభుత్వం అధికారికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం తరపున ఆర్యవైశ్యులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అదేవిధంగా పరిగి మునిసిపాలిటీని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని, పరిగి నియోజకవర్గానికి నాలుగు వైపులా రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.

వాసవి మాత జయంతిని అధికారికంగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యంగా ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి కి ఆర్యవైశ్య సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతూ ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యక పరమేశ్వరి దేవి జయంతి వేడుక

– ఆర్యవైశ్యసమాజానికి శుభాకాంక్షలు చెప్పిన మున్సిపల్ చైర్ పర్సన్



**తాండూరు ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** తాండూరు మున్సిపాలిటీ కార్యాలయం లో ఆర్యవైశ్యుల కులదేవత వాసవి కన్యక పరమేశ్వరి దేవి జయంతి వేడుకలు తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి సమక్షంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆదివారం రోజు వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదేవత వాసవి కన్యకా పరమేశ్వరి మాతా జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా అవకాశం కల్పించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ ఆర్యవైశ్య ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ కల్వ సుజాత గుర్తు చేసినట్లు చెప్పారు. ఇది ముమ్మాటికీ తాండూర్ ప్రాంత ఆర్యవైశ్యుల విజయమని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్,బిజెపి ఫ్లోర్ లీడర్ నాగారం మల్లేశం, కౌన్సిలర్లు సుప్రీత, అంతారం కిరణ్, జంటుపల్లి వెంకటేష్ , మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, కరుణాకర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

– బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి బలవంత చారి




**ఉప్పల్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో మేతర సంఘం అధ్యక్షులు బిఆర్‌యస్ నాయకులు శివకుమార్ తన అనుచర వర్గంతో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి బలవంత చారి వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్ లో బిజెపి నీ మరింత బలోపేతం చేస్తూ ఉప్పల్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల ను సమస్యల ను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ప్రజలకు అండగా నిలుస్తూ ముందుకు వెళ్తున్న భారతీయ జనతా పార్టీ వైపు యువకులు ఆకర్షితులై వస్తున్నారని రానున్న కాలంలో పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయని అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ కోశాధికారి దువ్వాళ రమేష్ నాయకులు కొండలరావు మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దెల పద్మ యువ మోర్చా అధ్యక్షులు ఆడపు రమేష్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు జయరాం ఓబీసీ అధ్యక్షులు అమరేందర్ గిరిజన మోర్చా అధ్యక్షులు భానోత్ రాజు నాయక్ మైనార్టీ మోర్చా అధ్యక్షులు శ్రీధర్ల జాన్ జస్వీర్, అమిత్, కిషన్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ మహిళ శక్తి క్రికెట్ టోర్నమెంట్

– బిజెపి మహిళ సీనియర్ నాయకురాలు సువర్ణ షిండే ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్





**ఉప్పల్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** ఆదివారం రామంతపూర్ చిన్న చెరువులో బిజెపి సీనియర్ నాయకురాలు సువర్ణ సిండే ఆధ్వర్యంలో "మహిళా శక్తి" క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామంతాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా మాట్లాడుతూ మహిళలు ఎప్పుడూ కూడా వంటింటికే పరిమితం కాకుండా వివిధ రంగాలలో ముందుకు దూసుకెళ్లాలని అలాగే మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ మహిళలకు 33% రిజర్వేషన్ ఉండాలని మహిళలు అనేక రంగాల్లో స్ఫూర్తిగా నిలబడాలని కోరుతూ గెలిచిన మహిళలకి బహుమతి అందజేయడం జరిగింది మహిళా నారిశక్తికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమానికి లావణ్య, ప్రసన్న,రాజి,వాణి, లక్ష్మి, మేనక, రామేశ్వరి, సాయి లత, భాను, విద్య, కోమలి, నందిని, సుజాత, శ్రీలత, దుర్గా, కీర్తి, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టలు





- పెళ్లికూతురు తల్లిదండ్రులకు అందజేసిన గ్రామ సర్పంచ్ పరుశురాం
- సంతోషం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు బంధువులు

**తాండూరు ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం సిరిగిరిపేట గ్రామానికి చెందిన కర్కుముక్కుల అనిత, కృష్ణ దంపతుల కూతురు తులసి వివాహ వేడుకను పురస్కరించుకొని ఆదివారం రోజు గ్రామ సర్పంచ్ పరశురాం,కట్ట మైసమ్మ కమిటీ బృందం సభ్యులు, స్థానిక గ్రామ పెద్దల సమక్షంలో పెళ్లి కూతురుకు పుస్తే, మెట్టాలు కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన అనిత, కృష్ణల కూతురు తులసి (మమత) వివాహం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు ప్రాంతానికి చెందిన లక్ష్మి, మల్లేశం దంపతుల కుమారుడు ప్రవీణ్ కుమార్ తో వివాహం జరగనున్నట్లు చెప్పారు. దీంతో పెళ్లికూతురు తల్లిదండ్రులు అనిత, కృష్ణ లకు గ్రామ పెద్దల సమక్షంలో పుస్తె మెట్టెలు తన వంతు సహాయంగా ఈ పవిత్రమైన కానుకను అందజేసినట్లు చెప్పారు. ఈ పవిత్రమైన తాళిబొట్టు,మెట్టాలు నూతన దంపతులకు అందజేయడం చాలా సంతోషకరమైన విషయం అని చెప్పారు. అదేవిధంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పప్పి, కట్ట మైసమ్మ కమిటీ బృందం సభ్యులు, గ్రామ పెద్దలు తిమ్సన్ పల్లి లక్ష్మప్ప, కుర్కుము క్కుల జగ్గప్ప, అల్లాపూర్ రమేష్, దామరగిద్ద రాజు, తదితరులు ఉన్నారు.

# తాండూరులో సబ్ డివిజన్ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటుకు ముమ్మర ప్రయత్నాలు!

– పోలీసు కుటుంబాలకు భరోసానిచ్చేలా కార్యాచరణ – ఆపత్కాలంలో ఆసరాగా ఉండేలా

– వివరాల సేకరణలో నిమగ్నమైన పోలీస్ ఉద్యోగులు – త్వరలోనే కార్యాచరణ ప్రకటించే అవకాశం



**తాండూరు ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ సబ్ డివిజన్ పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహిస్తున్న అన్ని కేటగిరీలకు చెందిన పోలీస్ ఉద్యోగులు సబ్ డివిజన్ స్థాయిలో పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ను ఏర్పాటు చేసుకునేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సమాచారం కనిపిస్తుంది. గతంలో పోలీసు ఉద్యోగంలో భాగంగా విధులు నిర్వహించి అనుకోని ఘటనలలో ఇబ్బందులకు గురైన పోలీసు కుటుంబాలకు ఆసరాగా నిలవాలనే లక్ష్యంతో పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవలనే నిర్ణయానికి వచ్చినట్లు కనిపిస్తుంది. తాండూర్ సబ్ డివిజన్ పోలీసుల సంక్షేమం కోసం అందరి సూచనలు ఆచరణలోకి తీసుకొని పూర్తి నిర్ణయాన్ని ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటామనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎన్నాళ్ళు ఎదురు చూడలనే ఒకే ఒక్క ఆలోచనతో ఉన్నత అధికారుల సూచనలు, సలహాల మేరకు ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఎంతటి వారైనా సరే ఆపదలో ఉన్నప్పుడు వెన్ను తట్టి ధైర్యంగా ఉండు మీకు మేమున్నాము అనే ఒక్క నలుగురు వ్యక్తులు కూడ లేని సమాజంలో జీవిస్తున్నాం అంటే నమ్మశక్యం కాదు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మన విధి నిర్వహణ సక్రమంగా నిర్వహించినప్పటికీ కుటుంబంపై ఉన్న ఒత్తిడి భారంతో ఏదైనా జరగడానికి జరిగితే మన కుటుంబాలకు ఎవరు అండగా నిలుస్తారో ఒక్కసారి ఆలోచించాలి అని దానిని చూడాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు తోచినంత సహాయం చేయాలి అనే సోషల్ మీడియా ప్రచారానికి స్వస్తి చెప్పడానికి ఈ శాశ్వత నిర్ణయం సరైందేనని భావిస్తున్నామని చర్చించుకుంటున్నట్లు తెలిసింది. మన పోలీసులకు ఏమైనా జరిగితే అడిగే వారు ఒక్కరైనా ఉన్నారా ఆలోచించాలి కదా అని ప్రశ్నిస్తున్నారు. గత వారం రోజుల క్రితం ఓ పోలీసు సోదరుడు తిరిగిరాని లోకాలకు వెళితే ఆ కుటుంబానికి భరోసా కల్పించగలమా అనేది కోటి ప్రశ్నగా మిగులుతుంది కదా అని గుర్తు చేస్తున్నారు. ఇలాంటి అనేక విషయాలను జ్ఞాపకం చేసుకొని జిల్లా ఎస్పీ, తాండూరు సబ్ డివిజన్ పోలీస్ ఉన్నత అధికారుల అనుమతితో పోలీస్ సంక్షేమం కొరకై ఒక్క మంచి ప్రణాళిక బద్ధమైన వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు అయితే బాగుంటుందని ఆలోచనలో పడ్డారు తాండూరు సబ్ డివిజన్ పోలీసులు.

# నెరవేరిన ఉప్పల్ నియోజవర్గ పేద ప్రజల కోరిక

– 100 పడకల ఆసుపత్రి కి భూమి పూజ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే – ఫలించిన ఉప్పల్ ఎమ్మెల్యే కృషి







**ఉప్పల్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** మల్లాపూర్‌లో 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన భూమిపూజ కార్యక్రమం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భూమిపూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మెరుగైన వైద్య సదుపాయాలు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మల్లాపూర్ డివిజన్ పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు సమీపంలోనే అందించాలనే లక్ష్యంతో 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన తరువాత అత్యాధునిక సదుపాయాలతో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు అలాగే, అత్యవసర చికిత్స, ప్రసూతి సేవలు, సాధారణ వైద్య సేవలు, పరీక్షా కేంద్రాలు వంటి విభాగాలతో ఈ ఆసుపత్రి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఈ సునీత మాజీ కార్పొరేటర్లు, అధికారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ బాటలో యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆకారపు అరుణ్ పటేల్






– ప్రజా సేవలోనే మన సంతోషం

– సమస్య ఏదైనా పరిష్కారమే లక్ష్యం

**ఉప్పల్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** ఆదివారం 'బస్తీ బాట' కార్యక్రమంలో భాగంగా వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని రాంశంకర్ నగర్ మధురా నగర్‌లో యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆకారపు అరుణ్ పటేల్ పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ స్థానిక ప్రజల సమస్య లను అడిగి తెలుసుకున్నారు ఈ పర్యటనలో కాలనీ వాసులు తమ ప్రాంతంలో ఎదుర్కొం టున్న పలు సమస్యలను అరుణ్ పటేల్ దృష్టికి తీసుకువచ్చారు. కొత్త రోడ్ల నిర్మాణం, కొత్త స్ట్రీట్ లైట్ల ఏర్పాటు, కరెంటు పోల్స్, వేలాడుతున్న వైర్ కేబుల్స్ సరిచేయడం డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడం ప్రజల కష్టాలను స్వయంగా చూసిన అరుణ్ పటేల్ సానుకూ లంగా స్పందించారు. మన ప్రియతమ నాయకులు మం దుముల పరమేశ్వర్ రెడ్డి సహకారం మార్గదర్శకత్వంలో సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు ఈ సమస్య లన్నింటినీ వీలైనంత త్వరగా పరిష్కరించి, కాలనీ వాసులకు ఉపశమనం కలిగించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రంజిత్ రెడ్డి రాజేశ్వర్ బొడ్డుపల్లి రవి పాసుల శ్రీనివాస్ రెడ్డి జిలేందర్ రెడ్డి శివకుమార్ రాజ్నిష్ కుమార్ పరశురాం లవణ్ కుమార్ సత్యనారాయణ సుబ్బారావు మల్లేష్ యాదవ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం







**ఉప్పల్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** మధుర చారిటబుల్ ట్రస్ట్ కిమ్స్ హాస్పిటల్,సదూరం కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రాగిడి లక్ష్మారెడ్డి 271 మెగా క్యాంపు ఈ ఉచిత మెగా వైద్య శిబిరం రీజిస్ హెరిటేజ్ స్కూల్ శ్రీనగర్ కాలనీ, బీరప్పగడ్డ, ఉప్పల్లోనిర్వహించారు. భారీ ఎత్తున ఈ హెల్త్ క్యాంపులో బీరప్ప గడ్డ డివిజన్లో వాసులు పాల్గొన్నారు గత 25 సంవత్సరాలుగా మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గం లో అనేక రకాల ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్న రాగిడి లక్ష్మా రెడ్డి ఈ మెగా క్యాంప్ లో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్స్, గైనకాలజీ, ఆప్తమాలజీ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొన్నారు కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు మధుర చారిటబుల్ ట్రస్ట్ వారు సొంత ఖర్చుతో ఉచితంగా ఉప్పల్ నియోజకవర్గంలి ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందజేస్తున్న మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రాగిడి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం లో అన్ని డివిజన్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని, మా ఈ ట్రస్ట్ ద్వారా మహిళలకు ఉపాధి కల్పన ధ్యేయంగా కుట్టుమిషన్లు, అల్లికలు, ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు, విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమానాలు విదేశీ చదువులకు ప్రోత్సాహకాలు అందిస్తూ, నిరుద్యోగులకు ఉపాధి కల్పన ధ్యేయంగా మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తూ వారికి ఉద్యోగాలు కల్పిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తూ మరెన్నో ఇలాంటి సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని తెలియజేశారు. పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి ప్రతిసారి సహకారం అందిస్తున్న మధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులుకు కిమ్స్ హాస్పిటల్ మరియు సదూరం కంటి హాస్పిటల్యాజమాన్యానికి వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లిమధురా చారిటబుల్ ట్రస్ట్ మెంబర్స్ లి బీరప్ప గడ్డ డివిజన్లో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు






**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాసవి మాత జయంతి ఉత్సవాలు వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ హాల్లో ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష శతమి సందర్భంగా ఈ వేడుకలను రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఉమా శంకర్ ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి, వాసవి మాత చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు ఘటించారు. వాసవి మాత ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల అభివృద్ధి అధికారి సత్తార్, వైశ్య సంఘం సభ్యులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఉత్సవం భక్తి, గౌరవ వాతావరణంలో నిర్వహించబడింది.

## ధన్నారంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ఏర్పాటు

అభివృద్ధికి కృషి చేస్తాను అధ్యక్షుడు కురువ మాణిక్యం హామీ





**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):** వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు ధన్నారం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం గ్రామస్తుల సమక్షంలో ఆదివారం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి అధ్యక్షుడిగా కురువ మాణిక్యం, ప్రధాన కార్యదర్శిగా దొడ్ల ఆనందం, కోశాధికారిగా తెలుగు లక్ష్మయ్యను ఎంపిక చేశారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా వడ్డే రవి, ఈ.ప్రభాకర్ రెడ్డి, సి.మహిపాల్, ఎస్.జంగయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు కురువ మాణిక్యం మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ సభ్యులందరితో సమన్వయం చేసుకుంటూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## ఉప్పల్‌లో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

పాల్గొన్న ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి :** శ్రీ వాసవీ మాత జయంతి సందర్భంగా ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యక పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించిన కుంకుమ అర్చన కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అలంకరణలు పుష్పాభిషేకాలు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ కార్యక్రమంలో రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉప్పల్ ప్రజలందరికీ సుఖ శాంతులు ఆయురారోగ్యాలు కలగాలని కోరుకున్నారు. సమాజంలో ఐక్యత సౌభ్రాతృత్వం పెరగాలని ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిక్కుమల్ల రమేష్ శెట్టి నరేష్ గారు,పాలడుగు సంపత్, బిక్కుమల్ల రాకేష్, గౌరిశెట్టి శ్రీకాంత్, రేణిగుంట కిరణ్, దాచా రాకేష్, బిక్కుమల్ల సంతోష్, చంద్ర ప్రకాష్, రేణిగుంట చరణ్, "మహిళా మండలి సభ్యులు" భువనేశ్వరి పాలడుగు రాధిక బిక్కుమళ్ళ అర్చన బిక్కుమల్ల స్వప్న బిక్కుమల్ల శ్రీదేవి పాలడుగు ప్రశాంతి దాచా స్వాతి, బిక్కుమళ్ళ అపర్ణ, తోడుపునూరి స్వాతి, రేణిగుంట కళ్యాణి ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి కార్మికుల సమస్యలు
# పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం

– ఐఎన్‌టీయూసి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు



**సత్తుపల్లి ఏప్రిల్26(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల స్పందించి సీఎం రేవంత్ రెడ్డి వారి సమస్యలను పరిశీలించినట్లే, సింగరేణి కార్మికులు సమ్మెకు దిగక ముందే వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని,ఐ. ఎన్.టి. యు.సి సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్,తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజర్, బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ సారథ్యంలో యూనియన్ సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ క్రమంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి అనేకమార్లు చర్చలతో, సమావేశం ద్వారా, మెమోరాండం ల ద్వారా తీసుకెళ్లిన విషయాలకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి తలమానికమైన సింగరేణి సంస్థ గత 137 సంవత్సరాలుగా కార్మికుల కృషి తోనే అభివృద్ధి చెందుతూ, వారి రక్తం చెమటల ఫలితంగా లాభాల బాటలో నడుస్తూ ప్రభుత్వానికి ఆర్థికంగా తోడ్పడిందని తెలిపారు. ఇలా లాభాల్లో ఉన్నటువంటి సింగరేణి సంస్థ అకారణంగా నేడు సంస్థ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి, కొత్త ప్రాజెక్టులు చేపట్టలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తపరిచారు. సింగరేణి భవిష్యత్తు కొరకు కొత్త ప్రాజెక్టులు ఏర్పాటు,అలాగే కార్మికుల సంక్షేమానికి సంబంధించి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. సొంతింటి పథకం అమలు, అలవెన్సులపై చెల్లిస్తున్న ఇన్కమ్ టాక్స్ రియంబర్స్మెంట్, మెరుగైన పదోన్నతులు, మెడికల్ బోర్డులు వెంటనే నిర్వహించాలి.అలాగే ఇతర కార్మిక సంక్షేమ అంశాలు ప్రధాన 15 డిమాండ్లను ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిశీలించిన విధంగానే, సింగరేణి కార్మికుల సమస్యలు కూడా ప్రభుత్వం వెంటనే పరీక్షించాలని డిమాండ్ చేశారు. ఐ.ఎన్.టి.యూ.సి ఆధ్వర్యంలో కార్మికులకు భాగస్వామ్యంతో తీవ్ర ఆందోళనలు,సమ్మెలకు దిగాల్సిన పరిస్థితి నెలకొనక ముందే ప్రభుత్వం సానుకుల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### చింతకాని గ్రామంలో
# అర్క మల్టీ స్పెషలటి వారి ఉచిత వైద్య శిబిరం



**చింతకాని ఏప్రిల్26 ప్రజాజ్యోతి ప్రతినిధి :**చింతకాని గ్రామపంచాయతీలో సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ఆధ్వర్యంలో ఆర్కా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క వైద్య శిబిరంలో చెవి,ముక్కు,గొంతు, థైరాయిడ్, బిపి,షుగర్, మరియు జనరల్ ఫిజిషియన్, వైరల్ ఫీవర్ పాయిజన్చికిత్స,అస్తమా,దగ్గు,రక్తహీనత ట్రీట్మెంట్ సేవలు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాల నుండి వృద్ధులు వికలాంగులు, రోగులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. అనంతరం రోగులకు తగు సూచనలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఆర్కే హాస్పిటల్ డాక్టర్ ఆర్ రవికుమార్, డాక్టర్ తక్కెళ్ళపల్లి దుశ్యాంతరావు, డాక్టర్ కృష్ణ సాగర్ రెడ్డి, ఉప సర్పంచ్ కోలా ఉమారాణి, వార్డు మెంబర్లు పొనుగోటి బాబు, గంధసిరి లలిత, గ్రామపంచాయతీ సిబ్బంది, మనోహర్ బాబు యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

### ప్రజా పోరాట యోధుడు, రైతు
# పక్షపాతి కోలేటి నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు



**చింతకాని ఏప్రిల్25 ప్రజాజ్యోతి ప్రతినిధి :**ఎర్ర జెండాను గుండె నిండా నింపుకుని, కమ్యూనిజం సిద్ధాంతమే ఊపిరిగా, దశాబ్దాలుగా బడుగు, బలహీన వర్గాల గొంతుకగా నిలిచిన అలుపెరుగని పోరాట యోధుడు, సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజా పంథా నాయకులు మరియు రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరవనీయులు శ్రీ కోలేటి నాగేశ్వరరావుకి ఘన వందనాలు. పోరాటమే ఆయన ప్రస్థానం రైతు పక్షపాతి గా నాగలి పట్టిన రైతు కళ్లలో ఆనందం చూడటమే లక్ష్యంగా, వ్యవసాయ రంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన నాయకుడు ఆయన. రైతుల హక్కుల కోసం ఎండనక, వాననక రోడ్లపై నిలిచి గర్జించిన ఆయన స్ఫూర్తి అనన్యసామాన్యం. అణగారిన వర్గాలకు అన్యాయం జరిగినప్పుడు ముందు వరుసలో నిలిచి, బాధితులకు భరోసా కల్పించిన నిఖార్సైన ప్రజా నాయకుడు.పదవుల కోసం కాకుండా, ప్రజా సేవ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆయన వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శం. ఆయన మాటల్లో వాడి, పోరాటంలో వేడి కమ్యూనిజం పట్ల ఆయనకున్న అచంచల విశ్వాసానికి నిదర్శనం. విదేశీ పర్యటన సందర్భంగా నేడు నాగేశ్వరరావు తన సతీమణితో కలిసి అమెరికాకు వెళ్తున్న తరుణంలో, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉంటూ, సామాన్యుడి కోసం శ్రమించే మన నాయకుడు, ఈ పర్యటన ముగించుకుని మరింత నూతనోత్తేజంతో మళ్ళీ మన మధ్యకు రావాలని కోరుకుంటున్నాము మీ అమెరికా పర్యటన సుఖమయంగా సాగాలని, క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ నాగయ్య నారపోగు కార్యదర్శి మక్క సాగు రైతుల సంఘం, చింతకాని మండలం మరియు డైరెక్టర్ ఏక్స్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ ఖమ్మం

# కార్మికుల పోరాటంతోనే 8 గంటల పని దినం

– సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు
– బోనకల్ స్టడీ సర్కిల్లో "మే డే విశిష్టత" గురించి పాఠం బోధిస్తున్న పొన్నం




**బోనకల్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** కార్మికుల ఐక్య పోరాటంతోనే దేశంలో 8 గంటల పని దినం వచ్చిందని సిపిఎం ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో "మే డే విశిష్టత" గురించి ఆయన పాఠం బోధించారు. ఈ స్టడీ సర్కిల్ కు కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ స్టడీ సర్కిల్ లో పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... 1948 లో కారల్ మార్క్స్ రాసిన కమ్యూనిస్టు మేనిఫెస్టోలో మొదటి పదం "ప్రతి సమాజ చరిత్ర వర్గ పోరాటాల చరిత్ర" అని, చివరి పదం "ప్రపంచ కార్మికుల్లారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప" అని ఆనాడే చెప్పారని అన్నారు. కార్మికుల ఐక్య పోరాటాల ఫలితంగా 8 గంటల పని దినం వచ్చిందని ఆరోజు గుర్తుగా ప్రతి సంవత్సరం మే 1వ తారీకు ప్రపంచ కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ స్టడీ సర్కిల్ కు పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి వెంకట అప్పారావు, కూచిపూడి మురళి, గుగులోతు నరేష్, సిఐటియు నాయకులు బోయినపల్లి వీరబాబు, బూర్గుల అప్పచారి, పార్టీ సీనియర్ నాయకులు చలమల హరి కిషన్ రావు, బొప్పాల రమేష్, చేపూరి వెంకటేశ్వర్లు, కంసాని సూర్యప్రకాశ్రావు, గద్దె రామారావు, కుక్కల కోటేశ్వరరావు, బిల్లా విశ్వనాథం తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా శ్రీ వాసవి మాత జన్మదిన వేడుకలు

– హాజరైన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క
– డిప్యూటీ సీఎంకు శాలువాతో సన్మానించిన ఆర్యవైశ్య మండల సంఘం
– సినిమా హాల్ సెంటర్లో రింగును ఏర్పాటు చేసి మహాత్మా గాంధీ, చత్రపతి, శివాజీ విగ్రహాలను పెట్టాలంటూ భట్టికి వినతి పత్రం అందజేసిన మండల ఆర్యవైశ్య సంఘం
– సానుకూలంగా స్పందించిన బట్టి విక్రమార్క
– రింగును ఏర్పాటు చేసి విగ్రహాలను పెట్టిస్తానంటూ హామీ ఇచ్చిన బట్టి
– సంతోషించిన మండలం ఆర్యవైశ్య సంఘం




**బోనకల్, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారం గా "రాష్ట్ర పండుగగా" ప్రకటించింది. ప్రతి సంవత్సరం "వైశాఖ శుక్ల పక్ష దశమి" నాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వశీ ఈ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దానిలో భాగంగా బోనకల్ మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గో పూజ, అమ్మవారి జయంతి ఉత్సవాలు , విశిష్ట పూజా కార్యక్రమాలను బోనకల్లోని ఖమ్మం రోడ్ నందు గల శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం లో ఆర్యవైశ్య సోదర, సోదరీ మణుల భక్తి భావనలతో నిర్వహించారు. ఈవేడుకలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. శ్రీ కనక దుర్గా అమ్మవారి ఆలయం లో డిప్యూటీ సీఎం బట్టికి బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం ధన్యవాదములు తెలుపుతూ పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా బోనకల్ పంచాయతీ కార్యాలయం వద్ద సినిమా హాల్ సెంటర్లో రింగును ఏర్పాటు చేసి అక్కడ మహాత్మా గాంధీ, ఛత్రపతి శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి ఒక మెమొరాండం అందజేశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి కూడలి ని ( రింగ్) ఏర్పాటు చేసి అందులో మీరు కోరిన విధంగా విగ్రహాలను ఏర్పాటు చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెడే వెంకటేశ్వర రావు , సంఘ సభ్యులు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమోలు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిపల్లి కిషోర్ బాబు, పాసంగులపాటి కోటేశ్వరరావు, రావినూతల సర్పంచ్ బద్రు నాయక్ , ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు , చావా వెంకటేశ్వరరావు, బోనకల్ సాయిబాబా టెంపుల్ చైర్మన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బ్రహ్మంగారి 333వ ఆరాధన మహోత్సవాలు




**టేకులపల్లి,ఏప్రిల్ 26,ప్రజా జ్యోతి:**భక్తి భావంతో నిండిన ఆధ్యాత్మిక వాతావరణంలో టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో వైశాఖ శుద్ధ దశమి సందర్భంగా జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 333వ ఆరాధన మహోత్సవాలు ఆదివారం అత్యంత ఘనంగా ఆలయ కమిటీ వారు నిర్వహించారు. గ్రామం అంతా పండుగ వాతావరణంలో మునిగిపోయి,భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి వీరబ్రహ్మేంద్రస్వామి వారిని దర్శించుకున్నారు.ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభించారు. ఆలయ ప్రాంగణం మంగళ తోరణాలతో సుందరంగా అలంకరించబడింది. జెండా ఊరేగింపు భక్తుల మధ్య భక్తి ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. శ్రీ గోవింద మాంబా సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి నవనీత అభిషేకాలు ఘనంగా అర్చకులు వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలంకరణలతో స్వామివారు అద్భుతంగా దర్శనమిచ్చారు. మహా నివేదన, మహా మంత్రపుష్పం, మంగళ నీరాజనం కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తాయి. అనంతరం పల్లకి సేవను ఘనంగా నిర్వహించి,గ్రామలోని పురవీధులలో స్వామివారి ఊరేగింపు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు బ్రహ్మంగారి నామస్మరణతో భక్తి పరవశంలో తేలిపోయారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయగా, పెద్ద సంఖ్యలో భక్తులు స్వీకరించారు. మధ్యాహ్నం నుండి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన మహోత్సవం నిర్వహించబడింది.వేలాదిగా తరలి వచ్చిన భక్తులకు అన్న వితరణ కార్యక్రమం చేశారు. ఈ మహోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో టేకులపల్లి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయం భక్తి శోభతో కళకళలాడింది.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు తౌడోజు భిక్షమయ్య, ధర్మపురి శ్రీనివాసచారి, గజ్జెల రాంశేఖర్, నోముల భాస్కరాచారి, చంద్రగిరి రాధాకృష్ణ, చిలకమర్రి రామకృష్ణ, ధర్మపురి జనార్ధన చారి, అన్నారపు వెంకటేశ్వర్లు, ధర్మపురి వీర బ్రహ్మాచారి,కటుకోజ్వాల సురేష్, భౌరోజు బిక్షమయ్య, కటుకోజ్వల సురేష్ , బొడ్డుపల్లి బ్రహ్మాచారి, నోముల కళావతి, ఆకారపు స్వప్న , ఉరిమెల్ల యాదాచారి , వజ్రాల పరిపూర్ణ చారి, పర్వతం ఉపేంద్ర చారి, తౌడోజు మణికంఠ, తౌడోజు టీంకు, అనుగోజు నటరాజ్, టేకులపల్లి విశ్వబ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరామచంద్రుడు తన ఆలయాన్ని
# మరింత అందంగా నిర్మించుకుంటున్నారు

– భద్రాద్రిలో గోదావరి పుష్కరాల నాటికి భవ్య రామ మందిరం పూర్తి
– త్రిదండి చినజీయర్‌స్వామి వెల్లడి



**భద్రాచలం, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి:** 2027 సంవత్సరం జూలైలో జరిగే గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలంలో భవ్య రామ మందిరం రామ భక్తులకు అందుబాటులోకి వస్తుందని త్రిదండి చినజీయర్‌స్వామి వెల్లడించారు. ఆదివారం భద్రాచలంలోని రామాలయంలో జరిగిన కళావాహన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. సత్యానికి, ధర్మానికి ప్రతిరూపుడైన భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారు తన ఆలయాన్ని నూతనంగా నిర్మించుకుంటున్నారని, ఈ రోజున జీర్ణోద్ధరణ జరగగా, నూతన ఆలయం పుష్కరాల సమయం వరకు సిద్ధమవుతుందని అన్నారు. ప్రధాన ఆలయం మినహా చుట్టు ఆలయాలకు, అమ్మవారి ఆలయం జీర్ణోద్ధరణకు అనుజ్ఞ తీసుకోవడం జరిగిందని తెలిపారు. రాతి శిలలతో నూతన నిర్మాణాలు ఉండనున్నాయని, ప్రజలకు పూర్తి సౌకర్యవంతంగా ఉండేలా ఆలయాన్ని పునర్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. నూతన ఆలయంలో చుట్టు ఆలయాల సన్నిధిలో ఎవరున్నారనేది భక్తులకు అర్థమయ్యే ఆళ్వారులు, ఆచార్యులను ఉంచడం జరుగుతుందన్నారు. ఆలయ నిర్మాణ పనుల సమయంలో భక్తులు సహకరించాలని, శ్రీరామచంద్రస్వామి దివ్యమూర్తుల దయ ఎల్లప్పుడు మనపై ఉంటుందన్నారు. వారి ఆలయాన్ని తీర్చిదిద్దుకునే అరుదైన ఘట్టాన్ని మనం ఇప్పుడు చూడబోతున్నామని, భవిష్యత్తులో భవ్య రామాలయం మనకళ్ల ముందు సాక్షాత్కరం కానుందన్నారు.

### ఐటీడీఏలో గిరిజన దర్బార్
# తహసీల్దారు కార్యాలయంలో ప్రజావాణి

**భద్రాచలం, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి:** భద్రాచలం ఐటీడీఏ కార్యాయలంలో నేడు గిరిజన దర్బార్ నిర్వహించనున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ తెలిపారు. ఈ దర్బార్‌కు అన్ని శాఖల ఐటీడీఏ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని, సంబంధిత యూనిట్ అధికారులు సకాలంలో దర్బార్‌కు హాజరు కావాలని పీవో రాల్ కోరారు. అలాగే భద్రాచలం తహసీల్దారు కార్యాలయంలో ప్రజవాణి నిర్వహించనున్నట్లు తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంకు అన్ని శాఖల మండలస్థాయి అధికారులు హాజరవుతున్నందున ప్రజలందరూ తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సకాలంలో అందజేయాలని వారు కోరారు.

### రాములు వైద్యానికి కొత్తూరు
# పాలకవర్గం ఆర్థిక సహాయం



**సత్తుపల్లి ఏప్రిల్26(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల ఇందిరమ్మ రేవంత్ రెడ్డి కాలనీ కి చెందిన రాములు అనే వ్యక్తి అనారోగ్యం తో బాధ పడుతు న్నాడు.ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి,ఆరోగ్య పరిస్థితులపై తెలుసుకొని వైద్యానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాములు వైద్యానికి తమవంతుగా సహాయం చేశామని,ఇంకా భవిషత్ లో అవసరం ఉంటే సహాయంగా ఉంటామని అన్నారు.

# నూతన వధువుకు మట్టా ఆశీర్వాదం



**సత్తుపల్లి ఏప్రిల్26(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన నాగం రాంబాబు వారి కుమార్తె వివాహ వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై,నూతన వధువుకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యామాల ముత్యాలరావు, మున్సిపల్ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు కోలగట్ల చెన్నారావు,బండారు మరేశ్వరావు, కావేటి అప్పారావు, బెజవాడ శ్రీనివాసరావు, కోటమర్తి జవహర్లాల్, కొండపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# సంగారెడ్డి కలెక్టర్‌గా ప్రతీక్ జైన్ బాధ్యతల స్వీకారం: సంక్షేమ పథకాలే ప్రాధాన్యత అని వెల్లడి



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ : "రాష్ట్రంలో పాలనాపరమైన సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వం పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ప్రావీణ్యను రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బి) ప్రత్యేక కార్యదర్శిగా పంపింది. ఆమె స్థానంలో నారాయణపేట నుంచి వచ్చిన ప్రతీక్ జైన్, జిల్లా అభివృద్ధి బాధ్యతలను భుజానకెత్తుకున్నారు. ఆదివారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయనకు ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతానని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే తన ప్రాధాన్యత అని పేర్కొన్నారు."

## సంగారెడ్డిలో తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ : సంగారెడ్డి పట్టణంలో వాసవి మహా సంస్థాన్ చైర్మన్ తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ప్రభుత్వ అతిథి గృహం వద్ద జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ప్రభుత్వ అతిథి గృహం నుంచి కొత్త బస్టాండ్ కలెక్టరేట్ మీదుగా పాత బస్టాండ్ నుంచి వాసవి కన్యకా పరమేశ్వరి





ఆలయం వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. జై వాసవి జై జై వాసవి.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు, లలిత సహస్ర పారాయణం చదివారు. అనంతరం అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమాన్ని జరిపించారు.

### కలెక్టరేట్ లో వాసవి జయంతి

రాష్ట్ర ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారికంగా ప్రకటించడంతో కలెక్టర్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. వాసవి మాత చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు చేశారు. కలెక్టర్ కార్యాలయం సూపరింటెండ్ విజయలక్ష్మి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పూర్ణచందర్, కార్యదర్శి నామా భాస్కర్, వాసవి మహా సంస్థాన్ కోశాధికారి జూలకంటి మల్లేశం, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పుల్లూరి ప్రకాష్, చందా శ్రీధర్ ఇరుకుల ప్రదీప్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మ్యాడం రాధా కిషన్, జూలకంటి బుచ్చిలింగం పాల్గొన్నారు.

# తెలంగాణలో భారీగా వడగాల్పులు..

మొదటిపేజీ తరువాయి..

క్రమంలో సూర్యోదయం నుంచి సూర్యస్తమయం వరకు నిప్పులు కురిపిస్తున్నాడు. ముఖ్యంగా భానుడి ప్రభావంతో జనజీవనం అంతా అస్తవ్యస్తంగా మారిపోయింది. ఈ క్రమంలో సూర్యుడి ప్రభావంతో తెలంగాణ అంత నిప్పుల కొలిమిలా మారింది. ఉదయం 7 గంటల నుంచి భానుడు చుక్కలు చూపిస్తున్నాడు. మధ్యాహ్న సమయంలో విపరీతంగా వడగాల్పులు వీస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వాతావరణ అధికారులు సైతం ఎండల తీవ్రతతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. అత్యవసరం అయితే తప్ప బైటకు రాకూడదని తెల్చి చెప్పారు. ఎండల ప్రభావం నుంచి బైటపడేందుకు తగిన



జాగ్రత్తలు తీసుకొవాలని చెప్తున్నారు. మొత్తంగా భానుడి ప్రభావం వల్ల తెలంగాణ వ్యాప్తంగా 42 డిగ్రీల నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ముఖ్యంగా వడదెబ్బ ప్రభావంతో నిన్న ఒక్కరోజు తెలంగాణ వ్యాప్తంగా నలుగురు దుర్మరణం చెందారు. హనుమకొండ జిల్లాకు చెందిన సాదుల నరహరి (58), వరంగల్‌కు చెందిన ఎండీ యాకూబీ (63), మంచిర్యాల జిల్లా వాసి కొత్రంగి జయరాం (40), సూర్యాపేట జిల్లాకు చెందిన మామిడి నరసింహ (51) వడదెబ్బతో మరణించారు. వీరంతా పనులకు వెళ్లి వడదెబ్బ తగలడంతో చనిపోయినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. మరోవైపు, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక ఒకవైపు వర్షాలతో పాటు వానలు కూడా జనాలకు చుక్కలు చూపిస్తున్నాయి. ముఖ్యంగా అన్నదాతలు ఎంతో కష్టపడి పండించి పంటలు అన్ని అకాల వర్షం వల్ల నాశనం అవుతున్నాయి. భారీగా పెరిగిన పోయిన నేపథ్యంలో నీళ్లు ఎక్కువగా తాగుతూ ఉండాలని, అత్యవసరం అయితేనే బైటకు రావాలని వాతావరణ అధికారులు సూచిస్తున్నారు. మొత్తంగా ఫ్రూట్ జ్యూస్ లు, కొబ్బరి బొండాలను ఎక్కువగా తాగాలని చెప్తున్నారు. కాటన్ దుస్తులను ధరించాలని చెప్తున్నారు. ఓఆర్ఎస్ ద్రావణంను తాగాలని, శరీరంలో ఏ మాత్రం మార్పులు కన్పించిన వెంటనే వైద్యుల్ని సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఆదర్శ గ్రామ పంచాయతీ లో అవినీతి అక్రమాల అలజడి

**ప్రభుత్వ నిధులతో నిర్మించిన శ్మశాన వాటిక కు తండ్రి పేరు**

**గ్రామ వీడీసీ నిధులు రూ. 1.కోటి 30 లక్షలు మాయం**

**ముఖ్రా (కె) గ్రామ మాజీ ప్రజా ప్రతినిధుల అరాచకం**

**నూతన పాలక వర్గం సంచలన ఆరోపణలు**

**సమగ్ర విచారణ చేపట్టాలనీ డిమాండ్**

ఆదిలాబాద్ బ్యూరో , ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి): అది రాష్ట్ర,జాతీయస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆదర్శ గ్రామపంచాయతీ. ఎన్నో అవార్డులు సైతం సొంతం చేసుకున్న పంచాయతీ అది. ముఖ్యమంత్రి నుండి ప్రధానమంత్రి వరకు ప్రశంసలు అందుకున్న గ్రామం అది. ఇప్పుడు ఆ గ్రామంలో అవినీతి అక్రమాల అలజడి మొదలైంది. ఆదర్శం ముసుగులో అనేక లొసుగులు, అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా (కే) గ్రామంలో రాజకీయం అగ్గి రాజేస్తోంది. గతంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్, సర్పంచ్, ఎంపీటీసీ, పదవులను తన గుప్పిట్లో పెట్టుకుని కుటుంబ పాలన సాగించిన గాడ్గె సుభాష్ కుటుంబం పై నూతన పాలక వర్గం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు సంచలన ఆరోపణలు చేశారు. సర్పంచ్, ఎంపీటీసీ, ఉపాధి హామీ ఫీల్డు అసిస్టెంట్ పదవులను ఒకే కుటుంబం ఏలడమే కాకుండా గ్రామంలో నియంతృత్వ హిట్లర్ పాలన సాగించారని, అడ్డు వచ్చిన వారిపై అక్రమ కేసులను పెట్టి బెదిరింపులకు గురిచేశారని నూతన సర్పంచ్ గాయక్వాడ్ జైపాల్, ఉప సర్పంచ్ పవార్ బాలాజీ, వార్డు సభ్యులు సంయుక్తంగా ఒక ప్రెస్ నోట్ విడుదల చేయడం ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. గ్రామానికి చెందిన వీడీసీ నిధులు రూ. 1.కోటి 30 లక్షలు మాయం అయ్యాయని, అవి ఎటు పోయే ? అని ప్రశ్నించారు. గతం లో గాడ్గె మీనాక్షి సర్పంచ్ గా ఉన్న సమయంలో, ఆమె భర్త, అప్పటి ఎంపీటీసీ గాడ్గె సుభాష్ గ్రామ అభివృద్ధి





కమిటీ వ్యవహారాల్లో చక్రం తిప్పి నిధులను పక్కదారి పట్టించారని వారు ఆరోపించారు. వీడీసీ పేరు తో వసూలైన సుమారు రూ. 1 కోటి, 30 లక్షల నగదుకు ఎలాంటి లెక్కలు ఇప్పటి వరకు చూపలేరని పేర్కొన్నారు. వీడీసీ నిధుల గురించి గ్రామస్తులు ప్రశ్నిస్తే సమాధానం దాటవేయడంతో పాటు, బెదిరింపులు, భయాందోళనలకు గురిచేస్తున్నారని, గతంలో గ్రామంలో కొందరి పై అక్రమ కేసులు పెట్టించి, పోలీస్ స్టేషన్ చుట్టూ ప్రదక్షిణలు చేయించారని వారు మండిపడ్డారు.

### ప్రభుత్వం మంజూరు చేసిన శ్మశాన వాటికకు వారి తండ్రి పేరు..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా శ్మశాన వాటికతో పాటు పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డు, అన్ని జీపీలకు మంజూరు చేసి నిర్మించిందని, ముక్రా (కే) గ్రామానికి కూడా మంజూరు చేశాయని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలం లో స్మశాన వాటికను(వైకుంఠ ధామం) నిర్మించి, దానికి కీ.శే. జలబాజీ పేరుగా నామకరణం చేసి బోర్డు పెట్టడం ఎంత వరకు సమంజసమనీ అన్నారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి అంత్యక్రియలను శ్మశాన వాటికలో నిర్వహించుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వసతులు కల్పించాయని, చివరి మజిలీకి నోచుకోకుండా, అక్కడ అంత్యక్రియలు నిర్వహించకుండా అడ్డుకుంటున్నారని వారు తీవ్రంగా ధ్వజమెత్తారు. డంపింగ్ యార్డు, పంచాయతీ భవనం, పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటిక, క్రీడా మైదానం, సామూహిక మరుగు దొడ్లు ఇలా అన్ని ప్రభుత్వ పథకాలను వారి కుటుంబం స్వంత ఆస్తిలాగ, ఇది మాదే అంటూ ఉపయోగించుకున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో జరుగుతున్న సంఘటనల పట్ల ప్రశ్నించే వారి గొంతులను నొక్కేయడానికి మాజీ సర్పంచ్,



మాజీ ఎంపీటీసీ దంపతులు కులాలను పావులు గా వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. ఎస్సీ, బీసీ వర్గాలను రాజకీయంగా తమ స్వార్థానికి వాడుకుంటూ వారిని ముందు వరుసలో పెట్టి గ్రామంలో గొడవలు సృష్టిస్తున్నారని, ఇదేమీ అన్యాయమని ప్రశ్నించిన 30 మంది యువతపై అక్రమంగా కేసులు నమోదు చేయించారని వారు పేర్కొన్నారు. 2018 లో తమ గ్రామాన్ని గత ప్రభుత్వం కొత్త జీపీగా ఏర్పాటు చేసిందని, 2019 లో మొదటి సారి జనరల్ మహిళకు రిజర్వేషన్ వచ్చిందని చెప్పారు. సర్పంచ్ బరిలో కాకడే అనిత, గాడ్గె మీనాక్షి బరిలో నిలిచారని, ఓటమి చెందుతున్నామని తెలుసుకుని ముందస్తుగా ఇచ్చోడ లోని అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు రాజకీయ నాటకం ఆడారని, ఆలయంలో కాక్డే అనిత, దంపతుల కాళ్ళు పట్టుకుని మీరు సర్పంచ్ బరి నుంచి విత్ డ్రా చేసుకోవాలని, లేని పక్షంలో తాము ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించి, వారిని విత్ డ్రా చేసుకునేలా మోసం చేసిన చరిత్ర వారి కుటుంబానిదని వారు తీవ్రంగా మండి పడ్డారు. ఒకరు సర్పంచ్, మరొకరు ఎంపీటీసీ.. ఇలా పెత్తనం అంతా తమదే అన్నట్లుగా సాగిన గాడ్గె కుటుంబ నియంతృత్వానికి విసిగిపోయిన గ్రామ ప్రజలు గత ఏడాదిలో జరిగిన ఎన్నికల్లో ఏకమై గాయక్వాడ్ జైపాల్ ను సర్పంచ్ గా, వార్డు సభ్యులుగా కొత్త వారికి అవకాశం ఇచ్చి, ఓట్లేసి గెలిపించారని వారు స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించేందుకు కృషి చేస్తున్నామనీ వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ముక్రా (కే) మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యుల హయాంలో జరిగిన నిధుల దుర్వినియోగం రూ. 1.కోటి, 30 లక్షలు డబ్బు మాయం, ప్రభుత్వ స్థలాల దుర్వినియోగం, ప్రజలపై పెట్టిన అక్రమ కేసులపై సమగ్ర విచారణ జరిపించాలని నూతన పాలకవర్గం సభ్యులు డిమాండ్ చేశారు. ప్రజాధనాన్ని రికవరీ చేసి గ్రామాభివృద్ధికి సహకరించాలని వారు అధికారులను కోరారు. దీనిపై త్వరలోనే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీని కలిసి సమస్యను విన్నవించనున్నట్లు వారు వెల్లడించారు.

# దిగ్బంధనం నీడలో చర్చలు అసాధ్యం



మొదటిపేజీ తరువాయి..

పేజెష్కియాన్ వెల్లడించారు. అందుకే ఇరు దేశాల మధ్య చర్చలు జరగాలంటే ముందుగా అమెరికా ఆంక్షలను తొలగించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, శనివారం అమెరికా-ఇరాన్ మధ్య ఇస్లామాబాద్‌లో చర్చలు జరుగుతాయని అందరూ భావించారు. అయితే శనివారం రాత్రి కాసేపు హై డ్రామా నడిచింది. చర్చల కోసం పాకిస్థాన్ వెళ్లిన ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ అమెరికా ప్రతినిధులు రాకముందే ఒమన్ బయల్దేరి వెళ్లిపోయారు. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఫ్లోరిడాలోని పామ్ బీచ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు. పాకిస్థాన్‌లో జరగాల్సిన ఉన్నత స్థాయి శాంతి చర్చలకు తన ప్రతినిధులు జారెడ్ కుష్నర్, స్టీవ్ విట్కాఫ్‌లను పంపడం లేదని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని కీలక కామెంట్స్ చేశారు. తమ ప్రతినిధుల పాకిస్థాన్ పర్యటన వల్ల సమయం, ఖర్చు వృథా అవుతాయని ఆయన వ్యగ్యంగా మాట్లాడారు. ఎవరికీ తెలియని వ్యక్తులతో సమావేశమవ్వడానికి 15-16 గంటల పాటు ప్రయాణం చేయడం వృథా అంటూ పేర్కొన్నారు. ఇరాన్- అమెరికా మధ్య చాలా అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరినా, కొన్ని విషయాలు మాత్రం ఒప్పందానికి అడ్డంకిగా మారాయని తెలుస్తోంది. ముఖ్యంగా 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధిని నిలిపివేయాలన్న అమెరికా డిమాండ్‌ను ఇరాన్ అంగీకరించాల్సిందేనని ట్రంప్ పట్టుబడుతున్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ జెండాలను ఎగురవేయాలి



మొదటిపేజీ తరువాయి..

ఆయన కోరారు. ఈ మేరకు శనివారం పార్టీ శ్రేణులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన దిశానిర్దేశం చేశారు. ఏప్రిల్ 27న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం జరుగుతుందని కేటీఆర్ వెల్లడించారు. అయితే, రాష్ట్రంలో నెలకొన్న తీవ్రమైన ఎండలను దృష్టిలో ఉంచుకుని, పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ఈసారి ప్లీనరీని కేవలం రాష్ట్ర కార్యవర్గ సమావేశానికే పరిమితం చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ఇటీవల జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించిన క్రమంలో పార్టీ కార్యకర్తలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో జరిగే ఈ సమావేశానికి ఆహ్వానం ఉన్న వారు మాత్రమే హాజరుకావాలని కేటీఆర్ సూచించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులు మరియు మాజీ ప్రజాప్రతినిధులకు మాత్రమే ప్రవేశం ఉంటుందని తెలిపారు. మిగిలిన నాయకులు, కార్యకర్తలు తమ తమ నియోజకవర్గాల్లోనే ఉండి జెండా పండుగను ఘనంగా నిర్వహించాలని, ఉదయాన్నే స్థానిక ప్రాంతాల్లో వేడుకలు ముగించుకుని, ఆహ్వానం ఉన్న ప్రతినిధులు మధ్యాహ్నం 1:30 గంటల కల్లా హైదరాబాద్ చేరుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు పిల్లుట్ల రఘు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెందిన పిల్లుట్ల రఘుకు కండువా కప్పి కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. 60 ఏండ్లు పాలించిన ఈ కాంగ్రెస్ సన్నాసులు నల్గొండకు కనీసం నీళ్లు ఇవ్వలేదన్నారు. కానీ కేసీఆర్ పదేళ్లలో నల్గొండలోని చివరి మడివరకు నీళ్లు పారించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు మూడు మెడికల్ కాలేజీలు ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా వేధించిన ఫ్లోరోసిస్‌ను మిషన్ భగీరథతో తరిమికొట్టిన నేత కేసీఆర్ దామరచర్లలో అతిపెద్ద యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను స్థాపించాం. దేశ ప్రజలు అబ్బురపడేలా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని తీర్చిదిద్దారు కేసీఆర్. కేసీఆర్ 70 లక్షల మంది రైతులకు కరోనా లాంటి క్లిష్ట సమయాల్లో కూడా రైతుబంధు అందించారు. గురుకులాలతో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దారు. ప్రతి జిల్లాలో మెడికల్, నర్సింగ్ కాలేజీలతో వైద్య విద్యను అందించారు. కరెంటు కష్టాల రాష్ట్రాన్ని 24 గంటల విద్యుత్ రాష్ట్రంగా తెలంగాణను మార్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగు విస్తీర్ణాన్ని పెంచారు. నాడు మా పాలనలో కేసీఆర్ చేసిన అప్పు... నేడు తెలంగాణకు పెట్టుబడిగా మారిందని' కేటీఆర్ అన్నారు.

మరోవైపు 'మూడు ఫీట్లు ఉన్నోడు కూడా తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌పై మాట్లాడుతున్నాడు' అని రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా.. ఎవరు ఏం చేసినా మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని ప్రకటించారు. ఏవో చిన్న తప్పిదాలతో నల్గొండ జిల్లాలో 11 సీట్లు కోల్పోయాం. కానీ గెలిచిన కాంగ్రెస్ ఏం చేస్తోంది? అని నిలదీశారు. 'కాంగ్రెస్ పార్టీలో ఒక్కొక్కరు కమల్ హాసన్‌ను మించిన నటులు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్‌లు ఏమయ్యాయి?' అని ప్రశ్నించారు.

# భారత్ గ్రీన్ ఎనర్జీలో దూసుకెళ్లాలి..

మొదటిపేజీ తరువాయి..

చిహ్నంగా ఉండి, అంతరించిపోయే దశకు చేరుకున్న గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ పక్షి సంరక్షణ ఆవశ్యకతను ఆయన గుర్తు చేశారు. సిలిగురికి చెందిన 9వ తరగతి విద్యార్థి చందన్ మాలిక్ గీసిన చిత్రాన్ని ప్రధాని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆ బాలుడికి వ్యక్తిగత లేఖ రాసి ప్రోత్సహించడం ద్వారా యువ కళాకారులలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. అలాగే, బ్రెజిల్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో రెండు భారతీయ చీజ్ బ్రాండ్‌లు అవార్డులు గెలుచుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ, భారతీయ పాల ఉత్పత్తుల వైవిధ్యాన్ని కొనియాడారు. గౌతమ బుద్ధుని బోధనలు నేటి సంఘర్షణల ప్రపంచానికి అత్యంత అవసరమని ప్రధాని పేర్కొన్నారు. "శాంతి మనలోనే మొదలవుతుంది" అన్న బుద్ధుని సందేశాన్ని చిలీ దేశంలో లడఖ్‌కు చెందిన ద్రుబ్‌పోన్ ఓట్జర్ రిన్‌పోచే ప్రచారం చేయడం గర్వకారణమన్నారు. 2017లో వెదురును 'చెట్టు' వర్గం నుండి తొలగించడం వల్ల ఈశాన్య రాష్ట్రాల్లో వెదురు రంగం విప్లవాత్మక మార్పులు సాధించిందని ప్రధాని అన్నారు. ఈశాన్య భారతాన్ని లిలి'అష్టలక్ష్మి'లిలిగా అభివర్ణిస్తూ అక్కడి అభివృద్ధిని ప్రశంసించారు. డిజిటల్ రంగంలో జాతీయ ఆర్కైవ్స్ 20 కోట్లకు పైగా పత్రాలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చిందని వెల్లడించారు. అలాగే, ఫ్రాన్స్‌లో జరిగిన గణిత ఒలింపియాడ్‌లో భారతీయ బాలికలు కనబరిచిన అద్భుత ప్రతిభను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే జనగణన ప్రక్రియలో ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే సౌలభ్యం ఉందని, ఇప్పటికే 12 మిలియన్ల కుటుంబాల ఇళ్ల జాబితా పూర్తయిందని తెలిపారు. సౌర, పవన శక్తి వినియోగం మన భవిష్యత్తుకు కీలకమని పిలుపునిచ్చారు. తమిళనాడులోని కల్పక్కంలో ఉన్న ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించడం ద్వారా మన అణు శాస్త్రవేత్తలు చరిత్ర సృష్టించారని మోదీ ప్రశంసించారు. ఇది పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో నిర్మితం కావడం 'ఆత్మనిర్భర్ భారత్' సంకల్పానికి నిదర్శనమని ఆయన గర్వంగా ప్రకటించారు. మొత్తంగా, ఈ ఎపిసోడ్ భారతదేశ వైవిధ్యం, సాంకేతిక ప్రగతి మరియు పర్యావరణ బాధ్యతలను ప్రతిబింబించింది. కాగా.. పశ్చిమ బెంగాల్ రెండో విడత అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఉత్తర కోల్‌కతాలో భారీ రోడ్‌షోను ప్రారంభించడానికి ముందు.. ప్రధాని నరేంద్ర మోదీ నగరం నడిబొడ్డున ఉన్న అత్యంత పురాతనమైన తంతానియా కాళిబారిని సందర్శించారు. కాళీ మాత ఆశీస్సులు తీసుకున్న మోదీ, బెంగాల్ సంస్కృతితో తనకున్న అనుబంధాన్ని మరోసారి చాటుకున్నారు. కోల్‌కతా నగరం అధికారికంగా అభివృద్ధి చెందకముందే ఈ ఆలయం వెలిసింది. 1703వ సంవత్సరంలో స్థాపించిన ఈ క్షేత్రానికి 300 ఏళ్లకు పైగా చరిత్ర ఉంది. ఇక్కడ అమ్మవారిని మా సిద్ధేశ్వరిగా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. ఈ దేవతను జాగ్రత్‌గా భక్తులు విశ్వసిస్తారు. ఆధ్యాత్మిక గురువు రామకృష్ణ పరమహంసకు ఈ ఆలయంతో విడదీయలేని అనుబంధం ఉంది. ఆయన తరచుగా ఈ ఆలయానికి వచ్చి మా సిద్ధేశ్వరి భక్తి పారవశ్యంలో మునిగిపోయేవారని చరిత్ర చెబుతోంది. రామకృష్ణులు ఈ ఆలయ ప్రాంగణంలో పఠించిన అమృత వాక్కులు నేటికీ ఆలయ గోడలపై మనకు కనిపిస్తాయి. "శంకరేర్ హృదయ్ మాఝే, కాళీ బిరాజే" అంటే.. శంకరుని హృదయం మధ్యలో కాళీ అమ్మవారు కొలువై ఉన్నారని దీని అర్థం. దేశంలోని చాలా తక్కువ కాళీ దేవాలయాల్లో మాత్రమే మాంసాహార ప్రసాదాన్ని సమర్పిస్తారు. అందులో తంతానియా కాళిబారి ఒకటి. ఈ ఆచారం వెనుక ఒక ఆసక్తికరమైన కథ ఉంది. బ్రహ్మానంద కేశవ చంద్ర సేన్ అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ.. రామకృష్ణ పరమహంస స్వయంగా దబ్-చింగ్రి(కొబ్బరి బొండంలో వండిన రొయ్యల వంటకం) వంటి నైవేద్యాలతో అమ్మవారికి పూజలు చేశారు. నాటి నుండి నేటి వరకు అనారోగ్య సమస్యల నుంచి విముక్తి కోసం భక్తులు ఇక్కడ మాంసాహార ప్రసాదాన్ని సమర్పించే ఆచారం కొనసాగుతోంది. రామకృష్ణ పరమహంస స్వయంగా అనారోగ్యానికి గురైనప్పుడు కూడా ఆయన అనుచరులు ఇదే విధంగా మొక్కులు తీర్చుకున్నారని ఇక్కడి పూజారులు చెబుతారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967